శ్రీరామచంద్ర సద్గురు పరబ్రహ్మణే నమః.

# శ్రీ ముక్తికాంత చరిత్ర

అను

## శ్రీ దేవీ నవరాత్ర మహోత్సవ వజ్రోత్సవ సంచిక.



రచయిత:

ఉభయ భాషా ప్రవీణ

లింగాల సూర్యనారాయణ

Scanned with CamScanner

శ్రీ ర స్తు.

శ్రీరామచంద్ర సద్గురు పరబ్రహ్మణే నమః.

శ్రీరామచంద్ర గ్రంథమాల - షోడశ పుష్పము,

# శ్రీ ముక్తికాంత చరిత్ర

అను M.S. Sastri

## శ్రీ దేవీ నవరాత్ర మహోత్సవ వజ్రోత్సవ సంచిక.



ర చ యి త :

ఉభయ భాషాప్రవీణ

లింగాల సూర్యనారాయణ

Scanned with CamScanner

ప్రథమ ముద్రణ 1966.

అన్ని హక్కులు రచయితవి.

★

ఈ సొమ్ము శ్రీరామ క్షేత్రాభివృద్ధికి సద్వినియోగము
చేయబడును.

★

వెలయువారు :

ఉభయభాషాప్రవీణ

లింగాల సూర్యనారాయణ

దువ్వ P. O.

Via. తాడేపల్లిగూడెం

ప॥ గో॥ జిల్లా.

వెల రు 1—00,

Scanned with CamScanner

# * విజ్ఞప్తి. *

శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి మానవరూపము దాల్చిన యుపనిషత్సారము. ప్రాచీనకాలము నుండియు పరంపరాగతమై అవిచ్ఛిన్నమై యొప్పు బ్రహ్మవిద్యావాహినిని ముముక్షువుల హృదయసీమలయందు ప్రవహింపజేసి తాపత్రయాగ్ని చల్లార్చిన గృహస్థకల్పతరువు. వీరు 26 మే 1860 తేదీని తూ. గో. జిల్లా, పామర్రు గ్రామములో జన్మించిరి. తల్లి శేషాంబగారు; తండ్రి బ్రహ్మన్నశర్మగారు. వీరు పవిత్రమైన శుక్లయజుశ్శాఖా కాణ్వశాఖీయ బ్రాహ్మణ కుటుంబమునకు చెందినవారు.

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి మహాత్ములను, సాధువులను, యోగులను సేవించి కష్టతర యోగసాధనల గావించి అనేక మహిమలు వెలయించిరి. తమ ధర్మపత్నియగు శ్రీ బాపనాంబ గారితో క్రీ॥ శ॥ 1886 సం॥రమున శ్రీ దేవీపీఠమును స్థాపించిరి. అప్పటినుండియు 1965 సం॥రము (విశ్వావసు సంవత్సరము) వఱకును ఎట్టి అభ్యంతరములును కలుగక శ్రీ దేవీ నవరాత్ర మహోత్సవములు జరుగుచునేయున్నవి. 1966 దేవీ నవరాత్రములకు 80 సం॥రములు నిండును. అందుచే శ్రీ పరాభవ సం॥ర ఆశ్వయుజ శుద్ధపాడ్యమి (15 అక్టోబరు 1966 తేదీ) స్థిరవారం నుండి శ్రీ దేవీ నవరాత్రములు వైభవముగా జరుపదలచినాము.

శ్రీ మహర్షులవారి యుపాస్య దేవతయగు శ్రీ రాజ రాజేశ్వరీమాత చూపిన ప్రత్యక్షమహిమలు ఇందు వివరింపబడి నవి. సీతాదేవినే రాజరాజేశ్వరిగా నుపాసించి ఆ దేవిని సాక్షాత్కరింప జేసికొని, భక్తులకుగూడ అట్టి సాక్షాత్కారములను కల్గించుట మా గురుచక్రవర్తియందుగల విశేషము.

శ్రీ మండ సోమేశ్వరరావుగారు కృష్ణాజిల్లా, మాచవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు. వీరి తండ్రిగారైన శ్రీ వెంకటరమణయ్యగారు చాలకాలమునుండి శ్రీ సుబ్రహ్మణ్య మహర్షుల వారికి భక్తులై ప్రతి సం॥రమును శ్రీ రామక్షేత్ర మహోత్సవము లకు విరాళము లొసగుచున్నారు. " శ్రీ రామక్షేత్ర మాహాత్మ్యము '' ముద్రింపజేసి 1960 సరి॥రం మే 28, 29, 30 తేదీలలో శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి శతవార్షికోత్సవములు మహావైభవముగా జరుపుటకు ముఖ్యకారకులైరి. మఱియు నీ గ్రంథమును వెలుగులోనికి తీసికొనిరావలసినదగా నన్ను ప్రోత్సహించి విరాళ మొసగియుండిరి. శ్రీ వెంకటరమణయ్యగారికి నేను శాశ్వతకృతజ్ఞుడను.

మఱియు నాగార్జున సాగర్ డామ్‌వద్ద పి. డబ్ల్యు. డి. సూపర్‌వైజర్లుగా పనిచేయుచున్న శ్రీ మునుకుట్ల శేషయ్యశాస్త్రిగారి కుమారుడు 1. చిరంజీవి సోమేశ్వరశర్మ (ఎల్. సి.ఇ.) శ్రీ మునుకుట్ల వెంకటవాసుదేవ దీక్షితులుగారి కుమారుడు 2. చిరంజీవి వెంకటసుబ్రహ్మణ్యం (ఎల్. సి.ఇ.) గార్లు ఆ ప్రాంత

Scanned with CamScanner

ములో శ్రీ మహర్షులవారి మహిమలు ప్రచారముచేసి విరాళములు సేకరించి ఈ గ్రంథ ముద్రణకు విశేషముగా తోడ్పడియుండిరి. ఆ చిరంజీవు లిరువురకును నా శుభాశీస్సులు.

18–1–1966 తేదీని నేను ప్రకటించిన "శ్రీ భగవన్నామ మహిమ" ను పురస్కరించుకొని ఉదారహృదయులగు భక్తులు విరాళములు ఒసగియుండిరి. నాగార్జున సాగర్ డామ్ అధికారవర్గమువారు ఈ ముద్రణమునకై విశేషముగా తోడ్పడియుండిరి. దాతలందఱికిని నా కృతజ్ఞతాంజలి.

ఈ గ్రంథమును సమీక్షించి అభిప్రాయము లొసగిన మహాత్ములకు నా ప్రణామములు.

ఈ గ్రంథమును సర్వాంగసుందరముగా ముద్రించి సకాలములో మా కందజేసిన రాజమండ్రీలోగల అవంతీ ప్రెస్సువారి కెంతయు కృతజ్ఞుడను.

ఈ చరిత్రాధిష్ఠాన దేవతయగు జగజ్జనని శ్రీ రాజరాజేశ్వరీదేవి సర్వులకును సకలశుభములు నొసగుచు సర్వదా రక్షించుచుండుగాక.

Scanned with CamScanner

# విషయసూచిక.


| | పుట |
|---|---|
| ఇష్టదేవతా స్తుతి. | 23 |
| నిత్యప్రార్థన. | 24 |
| శ్రీరామచంద్రుని దినచర్య. | 27 |
| శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి రాజయోగాశ్రమ సేవాధర్మములు | 34 |
| శ్రీరామక్షేత్ర పర్వదినములు. | 39 |
| శ్రీసీతా పరమేశ్వరీ పూజావిధానము. | 41 |
| శ్రీ దేవీపూజా రహస్యము. | 49 |
| శ్రీ దేవీపూజా దశావతారములు, కాలములు. | 54 |
| శ్రీరాముడు గావించిన దేవీపూజ. | 61 |
| శ్రీ రాజరాజేశ్వరీమాత ప్రత్యక్ష మహిమలు. | 65 |
| ఫలశ్రుతి. | 82 |
| మంగళము. | 85 |


Scanned with CamScanner

# శ్రీముక్తికాంత చరిత్ర ముద్రణకు ద్రవ్యదాతలు

| | |
|---|---|
| శ్రీ మండ వెంకట రమణయ్యగారు, మాచవరం | రు 80-00 |
| శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారిభార్య వీరభద్రమ్మగారు రాజమండ్రి | 50-00 |
| శ్రీ వేదరాజు గంగాధరంగారు-భార్య సత్యవతిగారు అవిడి | 30-00 |
| శ్రీ ఘడియారం శ్రీరామచంద్రమూర్తిగారు యమ్ యి. భార్య లక్ష్మీసూర్యభ్రమరాంబగారు, బొంబాయి | 25-00 |
| శ్రీ సబ్బెళ్ళ సుబ్బప్పగారు వెదురుపాక | 20-00 |
| శ్రీ దేవరపల్లి బాపయ్యగారి కుమారులు శ్రీరాములుగారు పామర్రు | 10-00 |
| శ్రీ కర్రి నారయ్యగారి భార్యచెల్లాయమ్మగారు మహేంద్రవాడ | 10-00 |
| శ్రీ మునుకుట్ల వీరయ్యగారి కుమారులు శేషయ్యగారు - భార్య సూరమ్మగారు దువ్వ | 10-00 |
| శ్రీ మునుకుట్ల సుబ్బయ్యగారి కుమారులు శేషయ్య శాస్త్రిగారు భార్య వ్యాఘ్రేశ్వరమ్మగారు దువ్వ | 10-00 |
| శ్రీ టి. వెంకటరావుగారు నాగార్జునసాగర్ డామ్ | 10-00 |
| శ్రీ మునుకుట్ల వెంకటసుబ్రహ్మణ్యం. భార్య సీతామహాలక్ష్మి గారలు నాగార్జునసాగర్ డామ్ | 10-00 |
| శ్రీ కె రామారావుగారు అసిస్టెంట్ ఇంజినీరు నాగార్జునసాగర్ డామ్ | 10-00 |
| శ్రీ గాడిచలమయ్య - భార్యసుభద్రమ్మగారలు రాయవరం | 10-00 |
| శ్రీ కందర్ప సూర్యనారాయణ - భార్య సుబ్బలక్ష్మిగారలు మండపేట | 10-00 |
| శ్రీ లింగాల వెంకన్నగారు - భార్య మంగమ్మగారు దువ్వ | 5-00 |
| శ్రీ లింగాల సూర్యనారాయణగారు - భార్య సత్యవతిగారు దువ్వ | 5-00 |
| శ్రీ గోవిందవఝుల అనే గోవిందరాజుల సుబ్బారాయుడుగారు భార్య వీరమ్మగారు దువ్వ | 5-00 |
| శ్రీ తుట్టగుంట దక్షిణామూర్తిగారు, భార్యలక్ష్మీదేవిగారు దువ్వ | 5-00 |

Scanned with CamScanner

శ్రీ వక్కలంక సూర్యనారాయణగారు హిందీపండితులు భార్య
శేషారత్నంగారు దువ్వ 5_00

శ్రీ రెడ్డి బ్రహ్మన్న సూర్యప్రకాశం సోదరులు పామర్రు 5_00

శ్రీ మునుకుట్ల వెంకట వాసుదేవదీక్షితులుగారు భార్య వెంకట
సుబ్బమ్మగారు దువ్వ 5_00

శ్రీ భాగవతుల సుబ్బారావుగారు భార్యఅప్పలనరసమ్మగారు రాపర్తి 5_00

శ్రీ లింగాల వెంకటరమణశర్మగారు భార్యలక్ష్మీసరోజినిగారు వాగల్లు 5_00

శ్రీ అనిపెద్ది శేషయ్యగారి భార్యవీరవెంకమ్మగారు భీమోలు 5_00

శ్రీ తమిరిశ వెంకట సుబ్బమ్మగారు రావూరుపాడు 5_00

శ్రీ అనిపెద్ది గంగాధరశాస్త్రిగారు అన్నదేవరపేట 5_00

శ్రీ రెడ్డి కృష్ణమూర్తిగారు భార్య పార్వతీ భద్రకాళీదేవిగారు
మహేంద్రవాడ శ్రీరామక్షేత్రము 5_00

శ్రీ రెడ్డి వీరభద్రంగారు, భార్య జగదంబగారు భీమోలు 5_00

శ్రీ ఎ. వి. ధర్మారావుగారు నాగార్జునసాగర్ డామ్ 5_00

శ్రీ జి. సుబ్బారెడ్డిగారు. ,, 5_00

శ్రీ బి. కృష్ణమూర్తిగారు ,, 5_00

శ్రీ బి. సత్యనారాయణగారు ,, 5_00

శ్రీ డి. ఆదినారాయణగారు ,, 5_00

శ్రీ కె. శ్రీరామచంద్రమూర్తిగారు ,, 5_00

శ్రీ డి. రామరాజుగారు ,, 5_00

శ్రీ డి. బలరామరాజుగారు ,, 5_00

శ్రీ ఉపద్రష్ట వెంకట సుబ్రహ్మణ్యంగారు ,, 5_00

శ్రీ గోగినేని నాగేశ్వరరావుగారు ,, 5_00

శ్రీ సాగిరాజు లక్ష్మీపతిరాజుగారు ,, 5_00

శ్రీ జి. వెంకటేశ్వరరావుగారు ,, 5_00

శ్రీ దంటు భీమ శంకరశాస్త్రిగారు మందపేట 4_00

Scanned with CamScanner

# నాగార్జునసాగర్ డామ్ ద్రవ్యదాతలు

| | |
|---|---|
| శ్రీ నముడూరి మల్లేశ్వర తులసీదాసుగారు | రు 3-00 |
| శ్రీ పి. సుబ్బయ్యశాస్త్రిగారు | 2-00 |
| శ్రీ యన్. జగన్నాధరావుగారు | 2-00 |
| శ్రీ వి. రాజగోపాల మూర్తిగారు | 2-00 |
| శ్రీ బి. సిద్దప్పగారు | 2-00 |
| శ్రీ కె. రాధాకృష్ణమూర్తిగారు | 2-00 |
| శ్రీ మునుకుట్ల సూర్యనారాయణమూర్తిగారు | 2-00 |
| శ్రీ యమ్. సత్యనారాయణగారు | 2-00 |
| శ్రీ టి. జానేశ్వర్‌గారు | 2-00 |
| శ్రీ యమ్. వెంకటేశ్వర్లుగారు | 2-00 |
| శ్రీ పి. శ్రీరాములుగారు | 3-00 |
| శ్రీ సి. హెచ్. లోహిదాస్‌గారు | 3-00 |
| శ్రీ వి. పార్ధసారధిగారు | 3-00 |
| శ్రీ గోటేటి సూర్యప్రకాశరావుగారు | 3-00 |
| శ్రీ ప్రక్కి సూర్యవెంకట సుబ్రహ్మణ్యశర్మగారు | 3-00 |
| శ్రీ టి. లక్ష్మీనారాయణశర్మగారు | 2-00 |
| శ్రీ కె. పి. ఆర్. కె. రావుగారు | 2-00 |
| శ్రీ తుర్లపాటి వెంకట నాగేశ్వరరావుగారు | 2-00 |
| శ్రీ సి. అచ్యుతరామయ్యగారు | 2-00 |
| శ్రీ యస్. కె. టి. రెడ్డిగారు | 3-00 |
| శ్రీ నాగులకొండ అప్పలరాజుగారు | 3-00 |
| శ్రీ వి. రామనాధంగారు | 3-00 |
| శ్రీ మంత్రాల రామసోమయాజులుగారు | 3-00 |

Scanned with CamScanner

| | |
|---|---|
| శ్రీ గోటేటి వెంకటేశ్వరరావుగారు | 2_00 |
| శ్రీ సాగిరాజు రామరాజుగారు | 2_00 |
| శ్రీ ఎలమంచిలి శ్రీకృష్ణగారు | 2..00 |
| శ్రీ జె. బాలకృష్ణారావుగారు | 1_00 |
| శ్రీ బి. సత్తి రాజుగారు | 1_00 |
| శ్రీ కె. రాజేంద్రప్రసాద్‌గారు | 1_00 |
| శ్రీ కె. వి. కృష్ణారావుగారు | 1_00 |
| శ్రీ సి. రామచంద్రమూర్తిగారు | 1_00 |
| శ్రీ భూషణంగారు | 1_00 |
| శ్రీ కె. విశ్వనాధంగారు | 1_00 |
| శ్రీ పి. శంకరయ్యగారు | 1_00 |
| శ్రీ ఉదయగిరి గోపాలకృష్ణమూర్తిగారు | 1_00 |
| శ్రీ పి. యస్. ప్రసాదరాజుగారు | 1_00 |
| శ్రీ వి. వీరాస్వామిగారు | 1_00 |
| శ్రీ డి. శంకరరావుగారు | 1_00 |
| శ్రీ టి. ప్రభాకరరావుగారు | 1_00 |
| శ్రీ నటకుల వెంకటేశన్‌గారు | 1_00 |
| శ్రీ వి. రాజారామ్‌గారు నాగార్జున సాగర్ డామ్. | 1_00 |
| శ్రీ డాక్టరు మంచిరాజు హనుమంతరావుగారు ఆనంతపల్లి | 1_00 |
| శ్రీ గోదావరి యాజ్ఞ్యవల్క్యమహర్షిగారు జీలుగుమిల్లి | 1_00 |

Scanned with CamScanner

# పండితాభిప్రాయములు

## శ్రీ గాయత్రీ పీఠాధిపతులగు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ స్వాములవారి

## శుభాశీస్సులు

"మాయాంతు ప్రకృతిం విద్యాత్। మాయినంతు మహేశ్వరమ్" అను నుపనిషత్ప్రమాణానుసారము మాయ అనగా ప్రకృతి లేక శక్తి. ఆ మాయకలవాడు మహేశ్వరుడు. ఆపరమేశ్వరుని నిర్వికారముగను, సచ్చిదానందముగను, ఉంచియే ఈ మాయప్రపంచముగా పరిణమించినది. నిర్గుణపరబ్రహ్మము ఈ మాయతో కలిసినపుడే సగుణుడై సృష్టికర్త యగుచున్నాడు. సూర్యునిలోనుండి వెలుతురును విడదీయుటకు వీలులేనట్లు ఆ పరబ్రహ్మములోనుండి ఈ మాయను విడదీయుటకు వీలు లేదు. ఈ ప్రపంచములోని యన్నివిధముల శక్తులును ఆ మాయవే. ఆ మాయనే దేవి అని వర్ణింతురు. కనుక దేవి అనగా శక్తి స్వరూపము. ఈ ప్రపంచములోని చైతన్యమంతయు బ్రహ్మస్వరూపము. చైతన్యము శక్తి ద్వారా పనిచేయును. చైతన్యము లేనిదే శక్తి పనిచేయదు. శక్తి లేకుండగ చైతన్యము వ్యక్తము కాదు. రెండును ఒకేవ్యక్తి. చైతన్యము ప్రధాన

Scanned with CamScanner

ముగా నున్నపుడు పరబ్రహ్మమనియు, శక్తి ప్రధానముగా నున్నపుడు దేవి అనియు నందురు. కనుక దేవి అనగా చిత్+శక్తి =చిచ్ఛక్తి

ఆ దేవి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేయుటకును, భక్తిజ్ఞాన వైరాగ్యాది ధర్మములను స్థాపించుటకును, వివిధావతారములను ధరించిది. మహిషాసురాది రాక్షసులను ఆశ్వయుజ శుక్ల పక్షమున సంహరించి భక్తులను అనుగ్రహించినది. అందువలన ఆశ్వయుజ శుక్ల ప్రతిపదారభ్య నవమీ పర్యంతమును ఆ దేవియొక్క శరన్నవరాత్రములు దేశమందంతటను వైభవముగా జరుపబడును. ఇంకను ఆ మాసములో సృష్టిలోగల జీవులకు ప్రాణశక్తినిచ్చు సూర్యుడు తులాలగ్నమున నీచస్థితి యందుండుటచే మానవులకు శక్తితగ్గి, రోగములు వచ్చుటకు ఎక్కువ యవకాశముగలదు. కావున నాసూర్యునకుగూడ శక్తి నిచ్చు నా మహాదేవిని ఆ మాసమున ఆరాధించినచో నామెయనుగ్రహమువలన మనకు శక్తివచ్చి రోగములుపోయి సుఖముగనుండుటకు అవకాశముకల్గును. ఆ దేవినే రాజరాజేశ్వరియనియు, మహాత్రిపురసుందరి యనియు నందురు.

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షులవారు లోకక్షేమకరమగు నిట్టి రాజరాజేశ్వరీ నవరాత్రోత్సవములను 1886 నుండి యవిచ్ఛిన్నముగను మహావైభవముగను నెరవేర్చిరి. వారు ప్రారంభించిన దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు ఈ పరాభవాశ్వ

యుజ మాసమునకు 80 సం॥ములు నిండును; కనుక వారి శిష్యు లును, భక్తులును, ఈ పరాభవాశ్వయుజమాసములో శ్రీ దేవీ నవరాత్ర మహోత్సవములకు వజ్రోత్సవమును మహా వైభవ ముగా జరుపసంకల్పించిరి. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షులవారు శ్రీరామభక్తులగుటయేగాక జగజ్జననియగు రాజరాజేశ్వరీ దేవి యొక్క ఉపాసననుగూడ జేసి యా మహాదేవి సాక్షాత్కార మునుపొందిన మహనీయులు. వీరి ధర్మపత్ని పాపనాంబగారు గూడ శ్రద్ధాభక్తులతో దేవీపూజలు గావించి, యామెసాక్షా త్కారములను పొంది పూజ్యురాలై శిష్యవర్గముచే అనేకకుంకుమ పూజాది సత్కారములను పొందిన నారీరత్నము. శ్రీ దేవి ఈ దంపతులిద్దఱికిని అనేక విధములుగా పెక్కుమార్లు ప్రత్య క్షమై అనేక కష్టములను దాటించి వారిని దేశములో పూజ్యు లగు దంపతులనుగా జేసినది.

అట్టి పూజ్యదంపతులు ప్రారంభించిన శ్రీ దేవీ నవరాత్ర మహోత్సవములకు వజ్రోత్సవమును జరుపుట లోక కల్యాణ ప్రదమును, ముదావహమునై యున్నది. సేవించిన భక్తులంద ఱికిని శ్రీరాజరాజేశ్వరీ మాత అనేక దివ్యలీలలు చూపి యున్నది.

పైన తెలియజేసిన ప్రకారము శ్రీ రాజరాజేశ్వరీ దేవిని పూజించి, సేవించుట అందఱకును ముఖ్య కర్తవ్యమైయున్నది. కనుక ఆ యుత్సవములకు వజ్రోత్సవమును జరిపి లోక కల్యా

ణమును చేకూర్చు మహేంద్రవాడ శ్రీసుబ్రహ్మణ్యమహర్షి రాజయోగాశ్రమవాసులును, వీరందఱిలో ముఖ్య కార్యకర్త యైన శ్రీ చిరంజీవి లింగాల సూర్యనారాయణయును ధన్యులు.

శ్రీ రాజరాజేశ్వరీ దేవ్యనుగ్రహముచే మహేంద్రవాడ యాశ్రమము సర్వతోముఖముగ అభివృద్ధిగాంచవలెనని మా నారాయణస్మరణపూర్వ కాశీస్సులు.

శ్రీ గాయత్రీపీఠమ్
శంకర మఠము
మచిలీపట్నమ్
15–1–1966

ఇట్లు,
(Sd.) శ్రీ విద్యాశంకర భారతీస్వామి

---

" వ్యాకరణ వేదాంత విశారద, గీతావ్యాఖ్యాతృచక్రవర్తి, మంత్ర శాస్త్ర విశారద, పౌరాణిక శిరోమణి "

చిట్టావూరి అనంత పద్మనాభశాస్త్రి

శ్రీ సీతారాములు పరాశక్తి పరమ శివరూపులు. సీతా ధ్యానశ్లోకములో మంత్ర శాస్త్రమందిట్లున్నది.

సీతా ముదారచరితాం విధిశంభు విష్ణు.
వంద్యాం త్రిలోక జననీం నతకల్ప వల్లీం
హేమా మనేక మణిరంజిత కోటిభాస
భూషోత్క రామనుదినం లలితాం నమామి. ॥

షో అంత కర్మణి, అనగా సంహార శక్తియగు శివ శక్తియే సీత యని చెప్పబడెను. 'సదాశివ సమారాధ్యా' 'లక్ష్మణాగ్రజపూజితా' అను ప్రమాణములచే దేవి త్రిమూర్తులచే గూడ నమస్కరింప బడుననుట సత్యము. సీతయే లలిత.

మహేంద్రవాడలో శ్రీ సుబ్రహ్మణ్య యోగీంద్రులు 19-6-1941 తేదీవృషసం॥ర జ్యేష్ఠబహుళ నవమీ బుధవారము మధ్యాహ్నము గం 12-00 లకు నైవేద్యము చేయుచుండగా శ్రీసీతారాములు శ్రీరామపీఠమున పార్వతీ పరమేశ్వరులై సాక్షాత్కరించిరి.

ఇట్టి దివ్యానుభవములను బ్రహ్మశ్రీ లింగాల సూర్య నారాయణగారు తమగురువర్యుల యెనుబదవ దేవీ నవరాత్రములను పురస్కరించుకొని శ్రీదేవీనవరాత్ర మహోత్సవ వజ్రోత్సవ సంచికలో ప్రకటించిరి. ఈ గ్రంథమును సర్వవర్ణముల వారును సర్వాశ్రమములవారును తెప్పించుకొని యిందలి రహస్యములను తెలిసికొని ఆచరించి ధన్యులయ్యెదరుగాక.

దువ్వ మకాం | భక్తజన విధేయుడు,
6-3-1966 | (Sd.) చిఱ్ఱావూరి అనంతపద్మనాభశాస్త్రి.

మునుకుట్ల శేషయ్యశాస్త్రి దువ్వ

16—1—1966.

సద్గురు రామచంద్ర పరబ్రహ్మణేనమః

శ్లో॥ గురు మధ్యేస్థితంవిశ్వం । విశ్వ మధ్యేస్థితో గురుః
గురు ర్విశ్వం సమస్తంతు । తస్మై శ్రీగురవే నమః ॥

శ్రీ సుబ్రహ్మణ్య మహాత్ములవారు భృగ్వాది మహర్షి గణ సంప్రదాయములోని లోకోత్తర దివ్యపురుషులు. అఖండ బోధాగ్రగణ్యులు. శ్రీవారి చరణ సేవాభాగ్యము 1926 సం॥ రమునుండి నాకు లభించినది. మహాత్మలవారికి శ్రీసీతారాములు ప్రత్యక్షదైవములు. శ్రీవారు సీతాజగన్మాతనే రాజరాజేశ్వరిగా భావించి, పూజించి, సాక్షాత్కరింప జేసికొని శిష్య భక్తకోటికి శ్రీ దేవి దర్శనభాగ్యములు కలుగ జేసిన దయా సముద్రులు.

చిరంజీవి శ్రీ లింగాల సూర్యనారాయణ రచించిన శ్రీ దేవీ నవరాత్రమహోత్సవ(వజ్రోత్సవ) సంచికయందు వ్రాయ బడిన దేవీమహిమాదులు సత్య ప్రతిపాదకములు. ఈ దేవిపీఠ మున ప్రతి సం॥రము జరుగు నవరాత్రపూజలకు అనేక భక్తులు వచ్చి పూజలు చేయించుకొని సర్వ సౌఖ్యములను పొందు చుండుట ప్రత్యక్ష నిదర్శనము. కావున, కుటుంబ సౌఖ్య ములను, సర్వసంపదలను, భగవద్దర్శనములను పొందగోరు

వారెల్లరు మహేంద్రవాడలో శ్రీ రామ క్షేత్రమున గల శ్రీదేవిని సేవించి సకల శ్రేయములను పొందగలరని నాపరిపూర్ణ విశ్వాసము.

శ్లో॥ కాశీక్షేత్రం నివాసశ్చ । జాహ్నవీ చరణోదకం
గురుర్విశ్వేశ్వర స్సాక్షా । త్తారకం బ్రహ్మనిశ్చితం॥

దుర్ముఖ
16—1—1966

ఇట్లు, గురుపాదసేవకుడు
(Sd.) మునుకుట్ల శేషయ్యశాస్త్రి

---

## THE ALAMURU CO-OPERATIVE LAND MORTGAGE BANK LTD.,
## No. B. 140

*Sri K. Suryanarayana*, B. A.,
PRESIDENT.

ALAMURU,
*Date* 29-12-1965.

శ్రీ సద్గురుభ్యోనమః
శ్రీ రామచంద్ర పరబ్రహ్మణే నమః

సకల భువన సృష్టిస్థితిసంహార హేతుభూతమై సర్వమంగళములకు ఆకరమై సర్వసంపదలకు నిలయమై సర్వ శక్తులకు మూలమై వేదమాతయైన శ్రీ రాజరాజేశ్వరీదేవి మా గురుమూర్తి దివ్యతపోరాశియై శ్రీగురుపీఠమున ఎనుబది సంవత్సరములనుండి అధిష్ఠించి గురుపుత్రుల కోర్కెల నీడేర్చుచు, నేటివఱకు మేటియగు బాటచూపుచు విరాజిల్లుచున్నది. శ్రీగురుపీఠము భక్తులు ఏకోరికలు కోరినను అవి యెప్పుడును

సఫలమగుచుండుట వారి శిష్యులకు అనుభవసిద్ధము. విశేషించి నవరాత్ర పూజాసమయములలో ఆ మహా మాత అనుంగు బిడ్డలకు చాలమందికి దివ్య సాక్షాత్కార మొసంగి బ్రహ్మానంద సముద్రమున నోలలాడించుచుండును.

గురువును, గురుశక్తియు నొక్కటే. ఆమెయే ఆదిశక్తి. అన్నిశక్తులకును మూలశక్తి. వేదములకు మూలము. మఱియు మోక్షలక్ష్మియు ఆమెయే. ఇహ సుఖములను గోరు భక్తులకు ఐహికానందమును ప్రసాదించును. ఐహిక సుఖములను రోసి నిష్కామ భక్తి ప్రపత్తులచే సేవించు నిష్ఠా మయోగులకు మాయ తెరను తీసివైచి బ్రహ్మసాక్షాత్కార సిద్ధిని కలుగ జేయును. ఈ వజ్రోత్సవ సంచిక మా సోదరులును, సద్గురుమూర్తి ప్రియశిష్యులును అయిన శ్రీ లింగాల సూర్యనారాయణగారిచే రచింపబడుట ముదావహము. వారి స్వానుభవ విశేషములను, ఇతర సోదర శిష్యుల యనుభవములను చక్కగా చిత్రించిన యీ గ్రంధరాజము ముముక్షు జనానంద సంధాయకమై విరాజిల్లుగాక. సర్వేజనా స్సుఖినో భవంతు.

ఇట్లు,

(Sd.) డాక్టర్ కందర్ప సూర్యనారాయణ B. A.

(హో మి యో)

# కృతి సమర్పణము

శ్రీరామ తారక బ్రహ్మానంద మహాసామ్రాజ్య పట్టాభిషిక్తులై, గాయత్రీ సావిత్రీ సరస్వతీ దేవతాత్మక బాలా త్రిపురసుందరీ బ్రహ్మవిద్యా రాజరాజేశ్వరీ దేవతా సందర్శనానందులై, గృహస్థులకు కల్పతరువులై, నిరంతర జపయజ్ఞదీక్షితులై, మోక్షార్థులకు విజ్ఞానభిక్ష నొసంగుచు కన్న తల్లిదండ్రులైనను చూపజాలని యపారప్రేమతో నన్నాదరించి దరిజేర్చి రక్షించిన శ్రీశ్రీశ్రీ బాపనాంబా సుబ్రహ్మణ్య మహర్షి గురుదంపతులకు నా వాక్ప్రసూన మాలిక సమర్పితము.

Scanned with CamScanner

# శ్రీ ముక్తికాంత చరిత్ర

## ఇష్టదేవతాస్తుతి.

శ్లో. యావిద్యా శివకేశవాది జననీ యావై జగన్మోహినీ
యాబ్రహ్మాది పిపీలికాంత జగదానందైక సంధాయినీ
యా పంచ ప్రణవద్విరేఫ నళినీ యాచిత్కళా మాలినీ
సాపాయాత్ పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ.

సీ. ఏ దేవి నివసించు నెలమిఁద్రికూటాద్రి
నవరత్నకలిత సానువుల దరుల
నే రాణిక్రీడించు నిందీవరోదార
చారువిజ్ఞాన కాసారతటుల
నే సతి విహరించు భాసుర మంజరీ
రంజిత మోహ నారామసీమ
నే జాణ శయనించు నినచంద్రు లేకమై
యొలయించు పండు వెన్నెలల బైట

గీ॥ నట్టి మాయాప్రభూత దయా సమేత
నాది పరమేశ్వరీ మాత నాశ్రయింతు
భవ్యమయినట్టి మీ దివ్యపదము కొఱకు
పరమపుణ్యా! సుబ్రహ్మణ్య గురువరేణ్యా!

(గురు తారాంజలి)

## నిత్య ప్రార్థన

శ్లో॥ ఆపదామప హర్తారం। దాతారం సర్వసంపదాం
లోకాభి రామం శ్రీరామం। భూయో భూయో నమామ్యహం॥

శ్రీ సీతాపరమేశ్వరీ !

శ్రీరామ సాన్నిధ్యమున సృష్టి స్థితి సంహారములగావించు మూలప్రకృతివి. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి తపస్సునకు మెచ్చి శ్రీ రామపీఠమున స్థిర నివాస మేర్పచుకొని, బాల, త్రిపురసుందరి, రాజరాజేశ్వరీ రూపములతో శ్రీగురుదంపతు లకును, భక్తులకును సాక్షాత్కరించి దివ్య లీలలు చూపు ముక్తికాంతవు. ఒకప్పుడు శ్రీమహర్షి ప్రక్క బాలవై కూర్చుండియు, ఒకప్పుడు వాలుజడతో నిరాలంబమున నాట్యముచేయుచు, ఒకప్పుడు తళతళలాడు చీరధరించి సర్వాలంకారభూషితవై నవరత్నఖచితకిరీటముపై ముత్యాల జాలరులు వ్రేలాడుచుండ నీమెడలోని దివ్యమంగళ సూత్రములను గురువర్యుల భుజమునకు తగులునట్లు ప్రక్కనిలబడి గురుమండలమును కాపాడు మా కులదేవతవు. క్షేత్ర క్షేత్రజ్ఞులను పాలించు జగన్మాతవు. స్త్రీలకు సౌభాగ్యమును, కుటుంబ సౌఖ్యమునిచ్చి జన్మరాహిత్యమును గావించు ముక్తికాంతవు నీవే. మా కుంకుమ పూజాదులను స్వీకరించి మమ్ము అనుగ్రహింపుము.

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా! శ్రీరామచంద్రా! దుష్టశిక్షణ, శిష్టరక్షణ గావించుటకు అయోధ్యా

పురాధీశ్వరుడగు దశరథ చక్రవర్తికి జ్యేష్ఠపుత్రుడవై అవత రించిన పురాణపురుషుడవు. శ్రీ సుబ్రహ్మణ్య మహర్షులవారి తపోరాశినుండి బయల్వెడలి ధనుర్ధరుడవై శ్రీవారి నుడువులు తొక్కుచు కాపాడు భక్తవత్సలుడవు. మహేంద్రవాడలో శ్రీరామ సప్తాహయజ్ఞము చేయ సంకల్పించి భక్తులు వేను కాడియున్నపుడు పట్టపగలు శ్రీరామపీఠముపైనుండి విజృం భించి భుజించుచున్న గురువర్యుల జుట్టుపట్టుకొని యీవలికిని ఆవలికిని విసరికొట్టి శ్రీరామపీఠమందలి విగ్రహములను చెల్లా చెదరు చేసి మూఢులకు గూడ నూతన చైతన్యము కల్గించి సప్తాహయజ్ఞమును మహా వైభవోపేతముగా జరిపించుకొన్న దేవాదిదేవుడవు. ఒకనాటి యుదయమున నవరత్న స్థగితస్వర్ణ కిరీటముపై నెమలిపింఛము దాల్చి బాలకృష్ణుడవై జపయజ్ఞ దీక్షలో నున్న శ్రీమహర్షి బుజముపై చేయివేసి 'నీవును నేనును ఒక్కటేసుమా' అని అద్వైతమును జూపిన భక్తపరాధీనుడవు. తండ్రీ! మమ్ము గాపాడుము.

శ్రీరామ భక్తాగ్రేసరా! ఆంజనేయా!

శ్రీ మహర్షులవారు నిర్విరామముగా జపించు శ్రీరామ మంత్రమునకు ముగ్ధుడవై స్వచ్ఛమైన తెల్లని శరీరము దాల్చి మహర్షులవారి శిరస్సుపై నుండి యీవలికిని ఆవలికిని దుముకుచు ఆనందాబ్ధి నోలలాడు భక్తాగ్రేసరుడవు. ఒకప్పుడు జపించుచున్న గురువర్యుల హృదయపీఠమున విరాజిల్లు శ్రీ సీతారాములను దర్శించుచు నమస్కరించుచు నెదుట నిల బడు దాసభక్తుడవు. మాకు గూడ నీవలె శ్రీ సీతారామ

భక్తిని, బుద్ధిబలమును కల్గించి మేము గావించు పూజాదులను గాపాడుచుండుము.

శ్రీ గురుచక్రవర్తీ !

తాము యోగమార్గమున నిరాలంబములో సమాధి నిష్ఠయందున్నపుడు ఊర్ధ్వకుండలి మీ శిరస్సుపై పడగవిప్పి ఛత్రముపట్టుట యోగిచక్రవర్తి లక్షణములను దెల్పుటయే గదా ! చరాచర ప్రపంచమందలి చైతన్యముతో ఏకీభవించి శ్రీరామతారక పరబ్రహ్మ నిష్ఠాగరిష్ఠులై "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" అను మహావాక్యమునకు లక్ష్యభూతులై దేవతలచే గూడ నమస్కరింపబడుట తాము శ్రీరామతారక పరిపూర్ణ పరశివులని దెల్పుటయే గదా !

మహర్షి చంద్రా ! అల్పజ్ఞులము, సేవకులము. మాకు జ్ఞానమార్గమును చూపి సంసారార్ణవము నుండి దాటించి రక్షింపుడు. తమ పాదారవిందములకు మా పుష్పాంజలులు.

ధర్మము జయించుగాక. అధర్మము నశించుగాక. ప్రాణులు అన్యోన్య మైత్రితో మెలగుగాక. ప్రపంచ శాంతి కల్గుగాక. శ్రీరామక్షేత్రము సర్వతోముఖముగ వృద్ధినొందుగాక. శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి బోధామృతము దివ్యజ్ఞానము ప్రసాదించుగాక.

సర్వే జనా స్సుఖినోభవంతు

ఓం శాంతిః ఓం శాంతిః ఓం శాంతిః

Scanned with CamScanner

# శ్రీ రామచంద్రుని దినచర్య

శ్లో॥ శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం
ఆజానుబాహు మరవింద దళాయ తాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

శ్రీరామచంద్రుడు ఆదర్శ ధర్మమూర్తి. గురుసేవా ధర్మములను, గృహస్థ ధర్మములను, రాజధర్మములను చక్కగా నిర్వహించి లోకులకు చక్కని గుణపాఠముల నందజేసెను. బాల్యమునుండియు మానవుని వలెనే లీలలుచూపెను. బాల్యమున తన సోదరులతోను బాల్య మిత్రులతోడను సరయూనదీతీరమున కేగి బంతులాడెడువాడు. ఇతరమైన క్రీడలలో మునిగి ఆకలిదప్పికలు మఱచెడివాడు. తల్లి దండ్రుల యొక్కయు గురువులయొక్కయు ఆజ్ఞాను సారముగా వేదశాస్త్రపురాణములు తన సోదరులతో చర్చించెడివాడు. ఇది రాముని నిత్యకృత్యము. విద్య, వినయము, సుగుణసంపత్తి, ఉదారశీలము బాల్యముననే అలవడెను. గురుగృహమునకు వెళ్లి స్వల్పకాలములోనే సకల విద్యలు నేర్చెను. పదిరెండేండ్ల వయస్సులో విశ్వామిత్రుని యాగరక్షణార్థమై వెడలెను. అప్పటికే రాముని గుణములు లోకములో వ్యాపించెను. తాటకను చంపుమని విశ్వామిత్రుడు ఆజ్ఞాపించిన

వెంటనే మారుపలుకక రాముడు తాటకను వధించెను. తన శిష్యుని కార్యనిర్వహణ చాతుర్యము చూచి వెంటనే అస్త్ర శస్త్రముల ప్రయోగోపసంహారములను, ఆకలిదప్పికలులేకుండు నట్లు బల – అతిబల అను విద్యలను, అనేక రహస్య విద్యలను విశ్వామిత్రుడు రామలక్ష్మణుల కొసంగెను. రాముడు సుబాహు మారీచులను తరిమి యజ్ఞము నిర్విఘ్నముగా నెరవేర్చి పూర్ణాహుతిగావించెను. విశ్వామిత్రగురువు సంతోషించెను. రామలక్ష్మణులు విశ్వామిత్రునితో వనములో నున్నపుడు ఎట్టిసంతాపమునులేక గురుసేవ చేయుచుండిరి. తెల్లవారగట్ల గురువుకంటె ముందుగాలేచి గురుపాదములకు నమస్కరించి సంధ్యావందనాదికృత్యములు నెరవేర్చుకొనెడివారు. రాత్రి గురువునకు సేవచేసి గురువుగారు నిద్రించినపిమ్మట తాము నిద్రించెడివారు. గురువుతో చెప్పకుండగ ఏ పనియు చేసెడి వారుకారు.

ధనుర్భంగమునకు జనకపురము చేరినపుడు పట్టణ శోభ చూడవలెనని లక్ష్మణునికి కోరిక కల్గెను. అదిగ్రహించి విశ్వామిత్రుడు చూచిరండని ఆజ్ఞాపించిన పిమ్మటనే రామ లక్ష్మణులు పట్టణము చూచుటకు బయలు దేరిరి. గురువు నకు కావలసిన పుష్పాదులు తెచ్చియిచ్చుచు గురుసంతోష మునకై వలయు పనులన్నియు చేయుచుండెడివారు. సీతను చూచినప్పుడు తనకుగల్గిన సాత్వికశృంగార భావములను కప్పి

పృచ్ఛక శ్రీరాముడు గురువున కెఱిగించెను. విశ్వామిత్రుడు ఆజ్ఞాపించిన మీదటనే రాముడు ధనుర్భంగము గావించెను.

వనవాసకాలమున చిత్రకూటపర్వతముపై మునులతో ధర్మచర్చలు గావించుట రాముని దినచర్యలలో ప్రధానమైనది. వాల్మీకి, అత్రి, శరభంగుడు, సుతీక్ష్ణుడు మొదలగు మునులను సేవించుటజూడ రాముని చరిత్ర మనకు ధర్మమును, జ్ఞానమును, వైరాగ్యమును, భగవద్భక్తిని గల్గించుచున్నది. ధర్మరూపుడగు రాముని రాజ్యములో జనులు పాపకృత్యములను, అకాలమరణములను, రోగములను, దారిద్ర్యమును, దుఃఖమును ఎఱుగరు. అందఱును పరోపకారము, ఔదార్యము కల్గియుండిరి. బ్రాహ్మణుల యెడల శ్రద్ధాభక్తులు గలవారైయుండిరి. పురుషులు ఏకపత్నీవ్రతులుగాను, స్త్రీలు పతివ్రతలుగాను నుండిరి. రాజ్యముచేయుచు సీతతోగూడ రాముడు అనేక యజ్ఞములు చేసెను. రాణియగు సీత తన చేతులతో భర్తకును, అత్తలకును సేవలుచేయుచు ఆదర్శ సాధ్వియై యుండెను.

ధర్మావతారమూర్తియగు రాముని దినచర్యను గుర్తించి మనముకూడ నట్టి ప్రవర్తన నలవడ జేసికొనుట ముఖ్య కర్తవ్యము. రాముని దినచర్య ఆనంద రామాయణమున రాజ్యకాండలో 19వ సర్గయందు ఇట్లు దెల్పబడినది. వాల్మీకి తన శిష్యుడగు రామదాసుతో నిట్లు చెప్పుచున్నాడు.

శ్లో॥ శృణుశిష్య వదామ్యద్య । రామరాజ్ఞః శుభావహా
దినచర్యా రాజ్యకాలే । కృతా లోకాన్హి శిక్షితుం ॥

శ్లో॥ ప్రభాతే గాయకై గ్గీతై ర్బోధితో రఘునందనః
నవవాద్య నినాదాంశ్చ సుఖంశు(శ్రా)వసీతయా॥

శ్లో॥ తతోధ్యాత్వా శివం దేవీం । గురుం దశరథం సురాన్
పుణ్య తీర్థాని మాతౄశ్చ । దేవతాయతనానిచ ॥

శ్రీరామచంద్రుడు ప్రతి దినమును సూర్యోదయము నకు నాలుగు గడియలుకుముందుగా వందిమాగధుల మంగళగీత ములువిని మేల్కాంచి, శివుని, దేవిని, గురువును, దశరథుని, పుణ్యతీర్థములను, తల్లులను, దేవాలయములను పుణ్యనదులను స్మరించెడివాడు. పిమ్మట శౌచాది కృత్యములు తీర్చుకొని దంతధావనము చేసెడివాడు. ఒకప్పుడు ఇంటిదగ్గఱను, ఒక ప్పుడు సరయూ నదిలోను స్నానము చేసెడివాడు.

శ్లో॥ స్నాత్వా యథా విధానేన బ్రహ్మఘోష పురస్సరం ।
ప్రాత స్సంధ్యాంతతః కృత్వా బ్రహ్మ యజ్ఞం విధాయచ ॥

బ్రాహ్మణుల వేదమంత్రములతో యథావిధిగా స్నానము చేసి పిమ్మట ప్రాతఃకాలసంధ్యను బ్రహ్మయజ్ఞమును జేసికొని బ్రాహ్మణులకు దానము లొసంగి తన భవనమునకు వచ్చి, నిత్యాగ్నిహోమములు గావించి, పిమ్మట శివపూజ చేసెడివాడు. తరువాత కౌసల్య, కైక, సుమిత్రలకు ప్రత్యే కముగా పూజలు గావించెడివాడు. పిమ్మట గోవు, తులసి,

రావి మొదలగు వానికిని, సూర్యనారాయణమూర్తికిని పూజలు చేసెడివాడు. ఆ పిమ్మట సద్గ్రంథములను, గురువును పూజించెడివాడు. గురువు చెప్పిన బోధలను శ్రద్ధతో వినుచుండెడివాడు. అప్పుడు కామధేనువుచే కల్పింపబడిన యగ్నిపై తయారుచేయబడిన యల్పాహారమును తన సోదరులతోను, బ్రాహ్మణులతోను భుజించెడివాడు. తరువాత వస్త్రాదులు ధరించి అస్త్ర శస్త్రములదాల్చి వైద్యునిపిల్చి తన నాడీపరీక్ష చేయించుకొనెడివాడు. జ్యోతిశ్శాస్త్ర పండితులను పిల్చి పంచాగము వినెడివాడు.

**శ్లో॥ లక్ష్మీః స్యాదచలా తిథిశ్రవణతో వారా త్తథాయుశ్చిరమ్ ॥**

అను శాస్త్ర ప్రమాణమును బట్టి తిథి వినుటవలన లక్ష్మియు, వారమువలన ఆయుర్వృద్ధియు, నక్షత్రమువలన పాపనాశమును, యోగమువలన ప్రియజన వియోగనాశమును కరణమువలన సకలకోరికలు సిద్ధించుటయు జరుగును. కావున తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అను పంచ - అంగములను బ్రాహ్మణ ముఖతః వినెడివాడు.

పంచాంగ శ్రవణ మైనతర్వాత పుష్పమాల ధరించి అద్దము చూచుకొని భవనమునుండి బయటికివచ్చి తన ప్రజలతోను, మిత్రులతోను, ఆగతుంకులతోను ఇష్టాగోష్ఠి సల్పెడివాడు.

Scanned with CamScanner

అటు పిమ్మట ఉద్యానవనమునకు వెళ్ళి అచటి నుండి బయలుదేరి సైన్యమును తనిఖీచేసి తరువాత రాజదర్బారు లోనికి వెళ్ళి తన సోదరులతోను, పురుషులతోను, అధికారుల తోను ఆలోచించి ఆవశ్యక రాజకీయ కార్యములను నిర్ణయిం చెడివాడు. అప్పుడు మధ్యాహ్న కాలకృత్యముల నిర్వర్తిం చుటకు రాజభవనము ప్రవేశించెడివాడు. మరల మధ్యాహ్న స్నానముచేసి పితృతర్పణము చేసి, దేవతా నైవేద్యము చేసి, వైశ్యదేవము, కాకబలి, భూతబలి మొదలగునవి యిచ్చెడి వాడు. తరువాత అతిథులకును, బ్రాహ్మణులకును, యతు లకును భోజనము పెట్టినతరువాత తాను తినెడివాడు. భోజనా నంతరము తాంబూలము నమలుచు బ్రాహ్మణులకు దక్షిణ లిచ్చి నూరడుగులు నడచి విశ్రాంతి తీసికొనెడువాడు. విశ్ర మించిన తరువాత ఒక్క క్షణకాలము వినోదార్థమై రాజభవ నములోని పంజరములలో పెంచబడు పక్షులను చూచి మేడ పైభాగమున కెక్కి అయోధ్యా పట్టణమును పరిశీలించెడి వాడు. తరువాత గోశాలకు వెళ్ళి వాని సంరక్షణ తెలిసికొని అచటి నుండి అశ్వశాల ఏనుగుల శాల, ఒంటెలశాల, అస్త్ర శాల, తనిఖీ చేసెడివాడు.

ఈ పనులన్నియు చక్కబెట్టి దూతల గృహములను, తృణకాష్టస్థలములను చూచుచు రక్షణార్థమై కోటచుట్టును గల కందకములను పరిశీలించుచు రథారూఢుడై అయోధ్యా రాజమార్గము నుండి కోట ద్వారములను, ద్వారపాలకులను

పరిశీలించెడివాడు. తరువాత బంధువులతో గూడి సరయూ నదీతీరమున విహరించుచు సైనిక శిబిరములను జూచి రాజ భవనము జేరి రాజకీయములను ఏర్పాటు చేసి సాయంకాల సమయమున సంధ్యావందనము పూజాదులు నిర్వర్తించుకొని భోజనము చేసెడివాడు. పిమ్మట దేవాలయములకు వెళ్ళి దేవతలను సందర్శించి భగవన్నామ సంకీర్తనము గాంచి పురాణములు విని తన భవనమునకు మరలివచ్చెడివాడు. తరువాత తన బంధువులతో తన పరివారము విషయములు చర్చించెడి వాడు. (సార్థయామాం నిశాంనీత్వా) ఒకజామున్నర రాత్రి గడచిన తరువాత శయనగృహము ప్రవేశించి విశ్రాంతి తీసికొనెడివాడు.

శ్రీరామచంద్రుని నియమిత దినచర్య అందఱకును ఆదర్శమైయున్నది. కావున శ్రీరామునివలె మనము నిత్యమును దినచర్య అలవఱచుకొనినచో ఇహపరలోకములలో కల్యాణ పరంపరలు కల్గును. కావున శ్రీసుబ్రహ్మణ్య మహర్షులవారి భక్తులందఱును రాముని దినచర్య నలవాటు చేసికొని శ్రీరామ సాక్షాత్కారము పొందెదరుగాక.

# శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి రాజ యోగాశ్రమ సేవా ధర్మములు.

శ్రీసుబ్రహ్మణ్య మహర్షులవారు 26 మే 1860 తేదీని తూ|| గో|| జిల్లా, పామర్రులో జన్మించిరి. భార్య బాపనాంబ గారు. ఈగురుదంపతులు 1886 సం||రమున శ్రీరామ పీఠమును, శ్రీ దేవీపీఠమును స్థాపించిరి.

22 మార్చి 1949 సం||రం తేదీని మహర్షుల వారు బ్రహ్మైక్యమందిరి. 31 మార్చి 1952 తేదీని శ్రీ గురుప్రతిష్ఠయు ఆశ్రమకార్య కలాపములును ప్రారంభమయ్యెను. భృగ్వాది మహర్షుల యాశ్రమ ధర్మములనే శ్రీవారు శిష్యులకుగూడ నలవడ జేసిరి. శ్రీ సీతా.రామ దర్శనభాగ్యము నందగోరు సాధనకులు ఈ క్రింది సేవాధర్మములు పాటించవలెను. శ్రీ గురువిగ్రహము పశ్చిమాభిముఖముగా ప్రతిష్ఠింపబడెను. ఎడమప్రక్కనే గురుపత్ని శ్రీ బాపనాంబగారి విగ్రహప్రతిష్ఠ 12-10-1964 వ తేదీని జరిగెను.

గురుదంపతులకు కుడిప్రక్క శ్రీరామపీఠము గలదు. అందు కోదండరాముడు, సీత, విష్ణువు, వెంకటేశ్వరస్వామి, కాశీ విశ్వనాథుడు, అన్నపూర్ణ, భద్రకాళీ రాజరాజేశ్వరీ దేవియు, పార్వతీదేవియు, విఘ్నేశ్వరుడు గలరు.

Scanned with CamScanner

తూ॥గో॥జిల్లా, విరవాడ గ్రామవాసులైన శ్రీజోస్యుల బుచ్చిరాజుగారు శ్రీరామపీఠమునకు మందిరమును చేయించి యిచ్చిరి. శ్రీరామపీఠ మందిరమునకు విద్యుద్దీపాలంకరణము గొలుగూరి మహాలక్ష్మమ్మగారు చేయించిరి. కర్రి ఆదిరెడ్డి గారు భార్య వెంకాయమ్మగారు కూడ ఆశ్రమములో విద్యుద్దీపాలంకరణము చేయించిరి.

ఆశ్రమమునకు వచ్చు భక్తులు గమనింపదగు సేవాధర్మములు :

## స్థాన శుశ్రూష

1. గురుభవనము చేరిన వెంటనే తారకతీర్థము అను పేరు గల నూతిలోని నీటితో పాదప్రక్షాళన మొనరించుకొనవలెను.

2. గురువులు సంచరించిన పవిత్ర ప్రదేశములను పరిశుభ్రము చేయవలెను.

3. మహర్షి జపించిన ప్రదేశమునకును, యోగము పట్టిన ప్రదేశమునకును, సంచరించిన ప్రదేశములకును, నిద్రించిన స్థలములకును, శయ్యకును, పాదుకలకును నమస్కరించవలెను. ఆ స్థలములు త్రొక్కరాదు.

## భావ శుశ్రూష

4. గులాబీపువ్వులు, మారేడు దళములు, మారేడుపండ్లు, ఉస్తికాయలు, అవిసె యాకు, అవిసె కూర, మధుర ఫలములు పట్టుకొని వెళ్ళవలెను.

## అంగ శుశ్రూష

5. గురుదంపతులను అభిషేకించుటకు అత్తరువు, పన్నీరు, ఆవుపాలు, కొబ్బరికాయలు సమర్పించుకొనవలెను. గురుదంపతులకు పూలమాలలు సమర్పించవలెను. ఆసనము, వస్త్రము, భూషణాదులు సమర్పించవలెను.

## ఆత్మ శుశ్రూష

6. ఆశ్రమములోనికి ప్రవేశించినపుడు శ్రీ గురుస్వరూపమును చూచుచు లోనికి వెళ్ళి ఘంటానాదము చేసి సాష్టాంగ దండప్రణామము గావించవలెను. గురుపాదుకలు స్వీకరించి ప్రసాదము పుచ్చుకొని గురువునకు అభిముఖముగా కూర్చుండి మనస్సును, మంత్రమును, గురుస్వరూపమును ఏకముచేసి గురుమంత్రమును జపించుకొనవలెను.

7. స్త్రీలు పసుపు, కుంకుమ మొదలగు మంగళద్రవ్యములతో ముక్తికాంత యగు శ్రీ రాజేశ్వరీ మాతను దర్శించవలెను.

8. సీతారాములను సాక్షాత్కరింపజేసిన మూర్తి యగుటచే గురువును విశ్వేశ్వరునిగా భావించవలెను.

9. దుస్స్వప్నములు కూడదు.

Scanned with CamScanner

10. సేవకుడై యుండవలెనే గాని అధికారిగా సంచరించరాదు.

11. తనకు కావలసిన వినోదములు జరుపరాదు.

12. గురువును ప్రార్థించునపుడు ప్రభో, దేవకులేశాన, స్వామీ, గురుమహారాజా, భక్తకులేశ్వర, అను పదలతో సంబోధించవలెను.

## దేవతా మందిరమున గమనింపదగు దోషములు

1. దేవతామూర్తిని దర్శించిన వెంటనే నమస్కరించకుండగ నుండరాదు.

2. అపవిత్రముగా నున్నపుడు లోనికి ప్రవేశించరాదు.

3. దేవుని యెదుట కాళ్ళు చాచుకొని కూర్చుండరాదు.

4. రెండు మోకాళ్ళను పైకి నిల్పి రెండు చేతులను చుట్టబెట్టి కూర్చుండరాదు.

5. విగ్రహము నెదుట నిద్రించరాదు.

6. దేవుని యెదుట భుజించరాదు.

7. దేవుని యెదుట అబద్ధమాడుట, గట్టిగా మాట్లాడుట, తమలోతాము సంభాషించుకొనుట, గట్టిగా అరచుట, కలహించుట కూడదు.

Scanned with CamScanner

8. ఇతరులను అచట తాను అనుగ్రహించకూడదు. ఇతరులకు నొప్పి కలుగునట్లు మాట్లాడరాదు. ఇతరులను నిందించరాదు. ఇతరులను స్తుతించరాదు. అశ్లీల శబ్దములు పలుకరాదు.

9. శక్తి కలిగియుండియు సామాన్యోపచారములు చేయరాదు.

10. దేవునికి నివేదన చేయకుండగ ఆహార పానీయములు సేవింపరాదు.

11. ఏ ఋతువునందు ఏయే ఫలములు ఉండునో వానిని నివేదన చేయవలెను.

12. దేవునివైపు తన వీపు త్రిప్పరాదు.

13. దేవునియెదుట నున్నపుడు ఇతరులకు నమస్కరించరాదు.

14. ఆత్మ ప్రశంస కూడదు. ఇతర దేవతలను నిందించరాదు.

15. పూజాసమయములో ఎవరితోను మాట్లాడరాదు.

16. సువాసనలేని పువ్వులతో పూజించరాదు; దీపము ముట్టుకొని ఆ చేతులతో పూజించరాదు.

17. పూజాసమయమున ఎఱ్ఱని, నల్లని, వస్త్రములు ధరించకూడదు.

Scanned with CamScanner

18. ఇతరుల వస్త్రమును, మాసిన వస్త్రమును ధరించరాదు.

### విశేష ధర్మములు

19. గురు జన్మదినోత్సవాదులు జరుగునపుడు శిష్యులు తీర్థప్రసాదములు తప్పక స్వీకరించవలెను.

20. శ్రీ గురుజయంతి రోజున దాహతీర్థములు ఇచ్చుకొనవలెను. మంత్రసిద్ధియగును.

21. గురుస్థానమును వీడుటచే మృత్యువును, గురుమంత్రమును విడుచుటచే దారిద్ర్యమును కల్గును.

## శ్రీరామక్షేత్ర పర్వదినములు

1. చైత్రశుద్ధ నవమి : శ్రీ రామ జననము; శ్రీ సీతా కల్యాణము.

2. వైశాఖ శుద్ధసప్తమి : పామర్రు - మహేంద్రవాడ సప్తాహములు జరిపిన రోజు.

3. వైశాఖ బహుళదశమి : ఆంజనేయ జననము.

4. జ్యేష్ఠశుద్ధ చవితి : శ్రీసుబ్రహ్మణ్య మహర్షి జననము.

5. ఆశ్వయుజ శుద్ధపాడ్యమి నుండి శ్రీదేవీనవరాత్రములు.

6. మార్గశిర శుద్ధపూర్ణిమ : శ్రీ రాజ రాజేశ్వరీదేవి అవతారదినము.

7. ఫాల్గుణ బహుళఅష్టమి : శ్రీసుబ్రహ్మణ్య మహర్షి నిర్యాణ దినము.

8. మంగళవారము : సీతాదేవి హనుమంతుని పూజించిన రోజు.

9. శుక్రవారము : దేవికి ప్రీతికర దినము.

10. గురుఏకాదశి : గురువారముతో కూడిన యేకాదశి. అవధూతలకును, శ్రీసుబ్రహ్మణ్య మహర్షికిని ప్రీతికరము.

11. శనివారము : భరతుడు హనుమంతుని పూజించిన రోజు.

# శ్రీ సీతా పరమేశ్వరీ పూజా విధానము

శ్రీ జనకచక్రవర్తియు ఆయన ధర్మపత్నియగు సుమేధా దేవియు చైత్ర శుద్ధ అష్టమి రోజున రాత్రి సీత నాగేటి చాలులో దొరికినపుడు గావించిన పూజావిధానము.

ఆచమ్య ... సంకల్ప్య, గోత్రస్య, నామధేయస్య, మమసకుటుంబస్య, సపరివారస్య, క్షేమస్థైర్య విజయాభయా యురారోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధఫలపురుషార్థ సిధ్యర్థం, హనుమత్సీతాలక్ష్మణ భరతశత్రుఘ్న సకలదేవతా పరివారసమేత శ్రీరామచంద్ర దేవతా ముద్దిశ్య శ్రీరామచంద్ర దేవతా ప్రీత్యర్థం, చతుర్దశ భువనాధీశ్వరీ శ్రీ సీతాపరమేశ్వరీ పూజాం కరిష్యే ॥

ఇతిసంకల్ప్య కలశారాధనం కృత్వా। శంఖమభ్యర్చ్య। శంఖోదకేన దేవమాత్మానం పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య। పుష్పాక్షతాన్ గృహీత్వా సీతాంధ్యాయేత్॥

### తదిత్థం

మూలాధారా దాబ్రహ్మ రంధ్రం జ్వలంతీం। జ్వాలదనలనిభాం। పరచిద్రూపాం। ప్రకాశలహరీం। శక్తిత్రయాత్మికాం। మూలప్రకృతి రూపిణీం। సీతాం విభావ్య। పుష్పాంజలా వానీయ। ఓం ఐం హ్రీం శ్రీం। సీతాయై



Scanned with CamScanner

పరమేశ్వర్యై । సాంగాయై సవాహన పరి పుత్రకాయై
పుష్పాంజలిం కల్పయామి ॥ ఇతిమూర్త్యా సంయోజ్య ।
పుష్పాంజలిందత్వా స్వర్ణమయ కమల కర్ణికా పీఠస్థిత నిర్వి
శేష పరబ్రహ్మాత్మక శ్రీరామ వామాంకే । ఓం ఐం హ్రీం
శ్రీం ఇత్యావాహ్య । ప్రాణప్రతిష్ఠాం కృత్వా ॥

శ్లో॥ సీతే సర్వజగన్మాత । శ్రీ రామానంద దాయినీ ।
యావత్పూజాం సమాప్యేహం తావత్త్వం సుస్థిరాభవ ॥

ఇతి సమ్ముఖీకృత్య ఓం ఐం హ్రీం శ్రీం ॥ శ్రీరామ
సహిత శ్రీ సీతా భగవత్యైనమః । సింహాసనం సమర్ప
యామి ॥

ఓం ఐం హ్రీం శ్రీం శ్రీరామ ... భగవత్యైనమః
పాద్యం సమర్పయామి ॥

ఓం ఐం హ్రీం శ్రీం శ్రీరామ ... సీతామహాలక్ష్మై
నమః । అర్ఘ్యం సమర్పయామి ॥

ఓం ఐం హ్రీం శ్రీం సీతాయైనమః ఆచమనీయం ।
స ... మి ॥

శ్లో॥ దుగ్ధం కామదుహోత్పన్నం దేవానాం ప్రీతిదాయకం ।
స్నానార్థంతే మయానీతం గృహాణఘట సంభృతం ॥
క్షీరేణ స్నపయామి ॥.

Scanned with CamScanner

శ్లో॥ దధిస్నాతుం దదామ్యేత దానీతం దధిసాగరాత్ ।
గృహాణ మస్నృణం స్వర్ణ ఘటస్థం చారుశీతలం ॥
దధ్నా స్నపయామి ॥

శ్లో॥ ఘృతం పితృమనుష్యాణాం దేవానాం ప్రీతికారణం ।
స్నాతుం గృహాణతత్కాలం ప్రత ప్త నవనీతజం ॥
ఘృతేన స్నపయామి ॥

శ్లో॥ మధుభ్రమర సంఘుష్టం నానా పుష్పరసోద్భవం ।
భక్త్యామయాహృతం శుద్ధం స్నానార్థం ప్రతిగృహ్యతాం ॥
మధునా స్నపయామి ॥

శ్లో॥ శర్కరాం గుడసంభూతాం శుభ్రాం మల నివారిణీం ।
తుభ్యం దదామిస్నానార్థం స్వాదుస్వాదు తరామహం ॥
శర్కరయా స్నపయామి ॥

శ్లో॥ మధుపర్కం గృహాణేమం కాంస్యసంపుట సంస్థితం ।
దధ్యాజ్య మధురూపం త్వం విధిపూర్వక మర్పితం ॥
మధుపర్కం స ... మి॥

శ్లో॥ తైలం పుష్పసుగంధాఢ్యం భ్రామ్యద్భ్రమరనాదితం ।
విలేపయామి సర్వాంగే సువర్ణ భషకస్థితం ॥
సుగంధతైలం సమర్పయామి ॥

శ్లో॥ ఉద్వర్తనం తవాంగేస్మిన్ లేపయామి సుభక్తితః ।
కాశ్మీరాగరు కర్పూర మృగనాభి వినిర్మితం ॥
ఉద్వర్తనం స ... మి ॥

శ్లో॥ స్నానార్థం జలమానీతం శీతముష్ణం యథారుచి ।
సుగంధితం సర్వనదీ తీర్థేభ్యః ప్రతిగృహ్యతాం ॥
స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి ॥

Scanned with CamScanner

శ్లో॥ వస్త్రయుగ్మం గృహాణేదం రత్నకింకిణికాయుతం ।
శ్వేతం పీతం తథారక్తం నీలచిత్రం యథా రుచి ॥
ఓం ఐం హ్రీం శ్రీం సీతాపరమేశ్వర్యైనమః ।
కౌసుంభాంబరం స ... మి ॥

శ్లో॥ యజ్ఞసూత్రం త్రివృత్సూత్రం రాజతం కాంచనం నవం ।
రత్నగ్రంధియుతం శుద్ధం మంత్రితం ప్రతిగృహ్యతాం ॥
యజ్ఞోపవీతం స ... మి ॥

శ్లో॥ ముక్తా మణిగణాకీర్ణం నానావర్ణ విచిత్రితం ।
దివ్యం పరమశోభాఢ్యం కంచుకం దేవిధార్యతాం ॥
కంచుకం ... స ... మి ॥

శ్లో॥ హరిద్రా రంజితాదేవీ సుఖసౌభాగ్యదాయినీ ।
అతస్తుభ్యం ప్రయచ్ఛామి హరిద్రాం సర్వకామదాం ॥
హరిద్రాచూర్ణం స ... మి ॥

శ్లో॥ కుంకుమం కామదం నిత్యం స్త్రీణాం ఫాలస్యభూషణం ।
ధారయస్వ మహాదేవి ప్రీత్యాతిలక ముత్తమం ॥
కుంకుమం స ... మి ॥

శ్లో॥ ఉదితారుణ సంకాశం జపాకుసుమ సన్నిభం ।
సీమంత భూషణార్థాయ సిందూరం దేవి గృహ్యతాం ॥
సిందూరం ... స ... మి ॥

శ్లో॥ యదం జనం నైకకుదం నేత్ర సౌందర్యసాధనం ।
చక్షుషోః కజ్జలం దేహి దేవి స్వర్ణశలాకయా॥ కజ్జలం స...మి॥

శ్లో॥ రత్నకంకణ కేయూర ముక్తాహారం సనూపురం ।
కుండలేకంఠసూత్రం చ గృహాణాభరణం శుభే ॥
సమస్తాభరణాన్ స ... మి॥

శ్లో॥ కంఠసూత్రం తాళపత్రం హరిద్రా కుంకుమాంజనం ।
సిందూరాదీన్ ప్రదాస్యామి సౌభాగ్యం దేహి మేఽవ్యయం ॥
సమస్తమాంగలిక ద్రవ్యాన్ సమర్పయామి ॥

శ్లో॥ కస్తూర్యా ద్యాశ్రయాగంధా భోగార్థం తే మయాహృతాం ।
నానా పరిమళద్రవ్యం గృహాణ పరమేశ్వరి ॥
దివ్య శ్రీచందనం ... స ... మి॥

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ ।
హరిద్రా కుంకుమోపేతాన్ గృహ్యతాం దేవి జానకి ॥
అక్షతాన్ సమర్పయామి ॥

శ్లో॥ మాల్యానిచ సుగంధాని మాలత్యాదీని జానకీ ।
మయాహృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతాం ॥
పుష్పాణి స ... మి॥

## అష్టోత్తర శతనామ పూజ

ఓం శ్రీ సీతాయైనమః
,, జానకీ దేవ్యైనమః
,, వైదేహ్యైనమః
,, రాఘవ ప్రియాయైనమః
,, రమాయైనమః

ఓం అవనీసుతాయైనమః
,, రామాయైనమః
,, రాక్షసాంత ప్రకారిణ్యైనమః
,, రత్నగుప్తాయైనమః
,, మాతులుంగ్యైనమః

Scanned with CamScanner

ఓం మైధిల్యైనమః
భక్తతోషదాయైనమః
పద్మాక్షజాయైనమః
కంజనేత్రాయైనమః
స్మితాస్యైనమః
నూపురస్వనాయైనమః
వైకుంఠనిలయాయైనమః
మాయాయైనమః
శ్రియైనమః
ముక్తిదాయైనమః
కామరూపిణ్యైనమః
నృపాత్మజాయైనమః
హేమవర్ణాయైనమః
మృదులాంగ్యైనమః
సుభాషిణ్యైనమః
కుశాంబికాయైనమః
దివ్యదాయైనమః
లవమాత్రేనమః
మనోహరాయైనమః
హనుమద్వందితపదాయైనమః
ముగ్ధాయైనమః
కేయూరధారిణ్యైనమః
అశోకవన మధ్యస్థాయైనమః
రావణాదిక మోహిన్యైనమః
విమానసంస్థితాయైనమః

ఓం సుభ్రువేనమః
సుకేశ్యైనమః
రశనాన్వితాయైనమః
రజోరూపాయైనమః
సత్వరూపాయైనమః
తామస్యైనమః
వహ్నివాసిన్యైనమః
హేమమృగాసక్తచిత్తాయైనమః
వాల్మీకాశ్రమవాసిన్యైనమః
పతివ్రతాయైనమః
మహామాయాయైనమః
పీతకౌశేయ వాసిన్యైనమః
మృగనేత్రాయైనమః
బింబోష్ఠ్యైనమః
ధనుర్విద్యావిశారదాయైనమః
సౌమ్యరూపాయైనమః
దశరధ స్నుషాయైనమః
చామరవీజితాయైనమః
సుమేధా దుహిత్రేనమః
దివ్యరూపాయైనమః
త్రైలోక్యపావన్యైనమః
అన్నపూర్ణాయైనమః
మహాలక్ష్మ్యైనమః
ధియైనమః
లజ్జాయైనమః

ఓం సరస్వత్యై నమః
శాంత్యై నమః
పుష్ట్యై నమః
క్షమాయై నమః
గౌర్యై నమః
ప్రభాయై నమః
అయోధ్యానివాసిన్యై నమః
వసంతశీతలాగౌరీస్నానసంతుష్ట
మానసాయై నమః
రమారామభద్రసంస్థాయై నమః
హేమకుంభపయోధరాయై నమః
సురార్చితాయై నమః
ధృత్యై నమః
కాంత్యై నమః
స్మృత్యై నమః
మేధాయై నమః
విభావర్యై నమః
లఘూదరాయై నమః
వరారోహాయై నమః
హేమకంకణమండితాయై నమః
ద్విజపత్న్యర్పితనిజభూషాయై నమః
రాఘవతోషిణ్యై నమః
రామసేవనారతాయై నమః
రత్నతాటకధారిణ్యై నమః
రామ వామాంకసంస్థాయై నమః
రామచంద్రైక రంజన్యై నమః

ఓం సరయూ జల క్రీడాకారిణ్యై నమః
రామ మోహిన్యై నమః
సువర్ణ తులితాయై నమః
పుణ్యాయై నమః
పుణ్యకీర్త్యై నమః
కలావత్యై నమః
కలకంఠాయై నమః
కంబుకంఠ్యై నమః
రంభోరవే నమః
గజగామిన్యై నమః
రామార్పిత మనసే నమః
రామవందితాయై నమః
రామవల్లభాయై నమః
శ్రీరామ పదచిహ్నాంకాయై నమః
రామరామేతిభాషిణ్యై నమః
రామపర్యంకశయనాయై నమః
రామాంఘ్రిక్షాళిన్యై నమః
వరాయై నమః
కామధేన్వన్న సంతుష్టాయై నమః
మాతులుంగకరాయై నమః
అద్వయాయై నమః
దివ్యచందనలిప్తాయై నమః
మూలకాసురమర్దిన్యై నమః
ఓం ఐం హ్రీం శ్రీం శ్రీ సీతా
పరమేశ్వర్యై నమః
నానావిధ పరిమళపత్ర పుష్పాణి
స ... మి ॥

Scanned with CamScanner

శ్లో॥ వనస్పత్యుద్భ వైర్దివ్యై ర్నానాగంధై స్సు సంయుతః ।
ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతాం॥
ధూపమాఘ్రాపయామి.

శ్లో॥ సాజ్యం త్రివ ర్తి సంయుక్తం వహ్నినాయోజితం ప్రియం ।
గృహాణమంగళం దీపం త్రైలోక్య తిమిరాపహం । దీపం...మి॥
ధూపదీపానంతరం ఆచమనీయం సమర్పయామి॥ నైవేద్యం॥

సువర్ణ రజతాదిభాజనభరితం ఖండలడ్డుక శష్కుల్యపూపాద్యుప
హారాదికం నివేదనార్థం నిక్షిప్య ॥

మూలమంత్రేణ అభిమంత్ర్య ।
నైవేద్యం ... యామి॥ మధ్యే మధ్యే పానీయం

శ్లో॥ పూగీఫల సమాయుక్తం । నాగవల్లీదళైర్యుతం ।
ముక్తాచూర్ణేన సంయుక్తం । తాంబూలం ప్రతిగృహ్యతాం ॥
తాంబూలం స...మి॥.

ఓం ఐం హ్రీం శ్రీం నీరాజనం దర్శయామి ॥
మహాలక్ష్మ్యై చ విద్మహే విష్ణుపత్న్యైచ ధీమహి తన్నోలక్ష్మీః
ప్రచోదయాత్ । ఇతిమంత్రపుష్పం స ... మి.

శ్లో॥ ఇందీవరదళశ్యామో రామో రాజీవలోచనః ।
మానసేవ ర్తతే యస్యాస్తాం సీతాం ప్రణమామ్యహం॥
నమస్తే సర్వరూపిణ్యై జగద్ధాత్రె నమోనమః ।
సంసార భయసంతప్తాం త్రాహిమాం దేవి జానకి॥
ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం । భక్తిహీనం మహేశ్వరి ।
యత్పూజితం మయాదేవి । పరిపూర్ణంతదస్తుతే ॥

Scanned with CamScanner

అనేన షోడశోపచార పూజనేన భగవతీ సర్వాత్మికా శ్రీరామ చంద్ర సమేత శ్రీ సీతామహాలక్ష్మీః సుప్రీతా సుప్రసన్నా వరదాభవంతు ॥

శ్రీ సీతాపరమేశ్వరీ ప్రసాదం శిరసా గృహ్ణామి ॥.

# శ్రీ దేవీపూజా రహస్యము

## శ్రీ మద్రాజరాజేశ్వర్యై నమః

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షులవారు శ్రీ రాజరాజేశ్వరీ మాతను ఉపాసించి సాక్షాత్కరింపజేసికొని నమ్మిన భక్తులకుగూడ ఆజగజ్జనని దివ్యదర్శనముల కల్గించిన లోకోత్తర మహిమాన్వితులు.

గాయత్రీ సావిత్రీ సరస్వతీ దేవతాత్మక బాలాత్రిపుర సుందరీ బ్రహ్మవిద్యా రాజరాజేశ్వరీ పూజాంకరిష్యే అని మహర్షులవారి పూజాసంకల్పము.

గాయత్రి : గానము చేయువారిని రక్షించునది. పరిపూర్ణబ్రహ్మమును పొందించునది. ఇహమందు సకల సుఖసంపదలను ఇచ్చునది. కావున పరాశక్తికే గాయత్రి అని పేరుకల్గెను.

సావిత్రి : సర్వజగములను పుట్టించువాడు కావున సూర్యునికి సవితా అని పేరుకల్గెను. పరశివునికి గూడ సవితా నామము సార్థక మగుచున్నది. సూర్యమండల మందున్న శక్తి సావిత్రీ నామముగలది.

సరస్వతి : అఖండాకార బ్రహ్మజ్ఞానమును ఇచ్చునది. కావున శ్రీదేవికి సరస్వతీ నామముకల్గెను.

బాలా : " బాల లీలావినోదిత్వా ద్బాలేతి కథి తేప్రియే "

శ్రీ దేవి బ్రహ్మశక్తి సృష్టికి ప్రథమావతారముగా నున్నదని భావము. నవ వర్షాత్మికయగు బాలలీలలు గల కుమారీరూప యని భావము.

త్రిపురసుందరి : బ్రహ్మ, విష్ణు, రుద్రులనెడు త్రిపురములయందున్నవాడు సదాశివుడు. అతని భార్య త్రిపుర సుందరి. శోభాయుక్త త్రిపురసుందరీ స్వరూపయని భావము.

రాజరాజేశ్వరీ :—

రాజ = ఇంద్రాద్యష్టదిక్పాలకులకును,

రాజ = వారికి ప్రభువులైన బ్రహ్మ విష్ణు రుద్రులకును,

ఈశ్వరీ :- ప్రభ్వి

అనగా ఇంద్రాద్యష్ట దిక్పాలకులకును వారికి ప్రభువులైన బ్రహ్మ విష్ణు రుద్రులకును ప్రభ్వియని యర్థము. ఈ జగన్మాతను అర్చించి, సేవించిన యెడల సకల సిద్ధులును

కల్గును. ఈమెయే బ్రహ్మవిద్యాస్వరూపురాలు. ప్రాచీనకాల మునుండియు హిందువులు ప్రతి శుభకార్యములోను గౌరీ పూజ చేయుచుండిరి. గౌరికి సర్వమంగళా అని పేరు. సమస్త శుభములనిచ్చు దేవత. ఈ పార్వతీ దేవియే జగన్మాతయై ప్రకృతిరూపిణియై ముక్తికాంతయై సృష్టిస్థితిసంహారములకు హేతువగుచున్నది.

"సర్వాభీష్ట సిధ్యర్థం సర్వాలంకరణ ప్రాప్త్యర్థం, మహాకాళీ మహాగౌరీ పూజాం కరిష్యే" అని మనసంకల్పము. గౌరియే ప్రకృతి. మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్. గీత 9 అ. 10 శ్లో ॥ నిర్గుణ పరబ్రహ్మమును ఆధారముగా జేసికొని ప్రకృతియే చరాచర ప్రపంచ సృష్టి గావించు చుండును. ప్రకృతియే మాయ, మూలప్రకృతి, పరాశక్తి, ముక్తికాంత అను నామములతో ప్రసిద్ధి నొందియున్నది. సామాన్యముగా మానవ కుటుంబమునకు తల్లిదండ్రులెట్లు కారణమో అట్లే లోకకుటుంబమునకు పార్వతీపరమేశ్వరులు తల్లిదండ్రులు. కావుననే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ ॥ రఘువంశము.

లోకమునకు తల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరులకు నమస్కరించుచున్నాను. అని కాళిదాసు కావ్యరచనకు పూనుకొనెను. ఆ విషయమునే హయగ్రీవుడు అగస్త్యమునితో నిట్లు చెప్పుచున్నాడు.

శ్రీమాతా శ్రీ మహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ ॥

Scanned with CamScanner

శ్రీమాతా : — 1 సర్వసులక్షణములు కల్గి ప్రకాశించుచున్న ఆదిలక్ష్మీ స్వరూపురాలు. 2 సకల సంపదలను, బ్రహ్మ పదప్రాప్తిని భక్తులకు కలగ జేయునది.

పార్వతీ పరమేశ్వరుల దాంపత్యము అర్థనారీశ్వర స్వరూపము. పార్వతి యెట్లు భర్త శరీరములో సగభాగము పంచుకొని దివ్యరూపము దాల్చెనో అట్లే శ్రీ రాజరాజేశ్వరీ మాతను సేవించినవారి దాంపత్యము అట్లు ఉండును. అట్టి సతీపతులకు కలహములుండవు. కావుననే కాంతార్ధ విగ్రహాయైనమః ॥ (లలితానామము 861) అని దేవీనామము చెప్ప బడినది.

శ్లో॥ మహోగ్ర కంఠీరవవాహనాయై మహోక్ష నందీశ్వర వాహనాయ ।
మూలప్రకృత్యై భువనాదికర్త్రే నమశ్శివాయైచ నమశ్శివాయ ॥

స్కాందపురాణము. శివరహస్య ఖండము సింహవాహినియు, మూలప్రకృతియు, సకలాధారయునగు దేవికి నమస్కారము. నందీశ్వర వాహనుడును, లోకములకు ఆదికర్తయునగు శివునికి నమస్కారము. అర్థాంగ నారీమణి మండనప్రభో । పతివ్రతామనోనాథ భక్తపాలనమో నమః । సనారీ విశ్వేశ్వర సంవాదము. శక్తి తత్త్వమునుగూర్చి బ్రహ్మ నారదునితో నిట్లు చెప్పుచున్నాడు.

శ్లో॥ ఏకరూపౌ చిదాత్మానౌ నిర్గుణౌ నిర్మలావుభౌ ।
యాశక్తిః పరమాత్మా సౌయోఽసౌసా పరమాతా ।
అంతరం నేతయోః కోఽపి సూక్ష్మం వేదచ నారద ॥

ఓనారదా! పరమాత్మయును, ఆదిశక్తియును ఒకటే. పరతత్త్వము జ్ఞానస్వరూపమును, నిర్గుణమును, నిర్మలమును అయియున్నది. ఏదిశక్తియో అదియే పరమాత్మ. ఎవడు పరమాత్ముడో అతడే శక్తిస్వరూపుడు. శ్రద్ధాభక్తులు లేనివానికి ఈ సూక్ష్మరహస్యము తెలియదు.

దేవీ భాగవతము 3 స్కం. 7 అ. 14-15 దేవియే తన యవతార లక్షణము నిట్లు చెప్పెను.

శ్లో॥ సాధూనాం రక్షణం కార్యం హంతవ్యాయేఽప్యసాధవః।
వేదసంరక్షణం కార్యమవతారైరనేకశః॥
యుగేయుగే తానేవాహమవతారాన్ బిభర్మిచ॥

దేవీభాగవతము 5 స్క 15 అ. 22-23.

సాధురక్షణము, దుష్టశిక్షణము, వేదరక్షణము గావించుటకు ప్రతియుగమందును నేను అవతరించెదను.

శ్రీ కృష్ణ పరమాత్మకూడ ఇట్లే చెప్పెను.

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే॥
భగవద్గీత 4 అ. 8 శ్లో॥.

మత్తః పరతరం నాన్య త్కించి దస్తి ధనంజయ
భగవద్గీత 7 అ. 7 శ్లో.

ధర్మసంస్థాపనము నిమిత్తము ప్రతియుగమునందును అవతరించెదను. నాకంటె అన్య మేదియును లేదు.

Scanned with CamScanner

శ్లో॥ బ్రహ్మవిద్యా జగద్ధాత్రీ సర్వేషాం జననీ తథా ।
యయా సర్వమిదం వ్యాప్తం త్రైలోక్యం సచరాచరం ॥
సైవ సేవ్యాచ పూజ్యాచ ॥
మార్కండేయ పురాణమ్, దేవీమాహాత్మ్యమ్.

బ్రహ్మవిద్యా స్వరూపిణియు, సకలమునకు జననియు, చరాచర ప్రపంచ మందంతటను వ్యాపించినదియు నగు దేవి సేవించదగినది. పూజింపదగినది.

" శివశక్త్యైక్యస్వరూపిణ్యైనమః " లలితా నామము 999.

శివుడును, శక్తియును, ఒక్కరూపమే. జగన్మాత దుష్ట శిక్షణము, శిష్టరక్షణము చేయుటకు అవతారములు దాల్చెను. గమనింపుడు.

| శ్రీ దేవీ దశావతారములు | కాలములు |
|---|---|
| 1. కాళి | ఆశ్వయుజ బహుళాష్టమి |
| 2. తార | చైత్రశుద్ధ నవమి |
| 3. షోడశి | |
| శ్రీ విద్యా, త్రిపురసుందరీ రాజ రాజేశ్వరీ | మార్గశిర శుద్ధపూర్ణిమ |
| 4. భువనేశ్వరి | భాద్రపద శుద్ధ ద్వాదశి |
| 5. భైరవి | మాఘశుద్ధ పూర్ణిమ |
| 6. ఛిన్నమస్త | వైశాఖ శుద్ధ చతుర్దశి |
| 7. ధూమావతి | జ్యేష్ఠ శుద్ధాష్టమి |
| 8. బగళాముఖి | వైశాఖ శుద్ధాష్టమి |
| 9. మాతంగి | వైశాఖ శుద్ధ తృతీయ |
| 10. కమల | మార్గశీర్ష బహుళ అమావాస్య. |

శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్య మహర్షులవారి యుపాస్య దేవత యగు శ్రీ రాజరాజేశ్వరీమాత మార్గశిరశుద్ధ పూర్ణిమనాడు అవతరించెను. ఆ శుభదినము భక్తులకు మహాపర్వదినము.

సీతకును రాజరాజేశ్వరికిని భేదములేదు. శివునికిని రామునికి భేదములేదు. మంత్రశాస్త్రమునందు శివోమా రామమంత్ర ధ్యానమిట్లు చెప్పబడినది.

శ్లో॥ రామాభిరామాం సౌందర్య సీమాం సోమావతంసకాం।
పాశాంకుశ ధనుర్బాణధరాం సీతాం త్రిలోచనాం॥

శ్లో॥ రామం త్రినేత్రం సోమార్ధధారిణం శూలినం వరం।
భస్మోద్ధూళిత సర్వాంగం కపర్దిన ముపాస్మహే॥

శ్రీ సీతారాములు అద్వైతరూపులు. శ్రీమహర్షులవారు బాల్యమునుండియు అనేక కోట్ల శ్రీరామ నామము జపించి యుండిరి. 19-6-1941 తేదీ వృష సం॥ర జ్యేష్ఠ బహుళనవమీ బుధవారము రోజున మధ్యాహ్నము గం॥ 12-00 లకు శ్రీగురువర్యులు శ్రీ సీతారాములకు నైవేద్యము చేయుచుండగా సీతారాములే పార్వతీ పరమేశ్వరులై సాక్షాత్కరించిరి. శంకరుడు స్ఫటిక కాంతిగల స్వచ్ఛమైన దేహముతోను, సర్పభూషణములతోను, జటాజూటమందు గంగయును, ఫాలభాగమున త్రినేత్రమును, శరీర మంతటను భస్మాంగరాగమును గల్గి దర్శనమిచ్చెను. శంకరునికి ఎడమ ప్రక్క పార్వతీదేవి సర్వాలంకారశోభితయై ప్రకాశించుచుం

డెను. పార్వతీ పరమేశ్వరులను ప్రమథగణములు సేవించు చుండిరి. ఆరోజున సీతారాములు పార్వతీ పరమేశ్వరులై నివేదనమారగించిరి. ఈ రహస్యము ఆనాటి మధ్యాహ్నకాలమున తత్త్వబోధ సమయములో శ్రీ మహర్షులవారు వెల్లడించి యుండిరి. ఈ ప్రత్యక్ష ప్రమాణముచే సీతకును రాజరాజేశ్వరికిని భేదములేదని స్పష్టమగుచున్నది.

ఒకప్పుడు శ్రీరాముడు అడవికి వేటకు వెళ్లినపుడు పార్వతీదేవియే సీతయై దుర్గాలయమునుండి వచ్చి రాముని ప్రక్క నిలబడినట్లు వాల్మీకి రచితమైన ఆనంద రామాయణమందలి మనోహరకాండలో చెప్పబడినది. కథ యిట్లు గలదు.

శ్రీరామచంద్రుడు కుశలవులతోను, లక్ష్మణాదులతోను వేటనిమిత్తమై అడవికేగెను. ధనుర్బాణములతో రాముడు ఒకమృగమును తరిమి చంపెను. సైన్యమును విడిచి రాముడొక్కడే దూరముగా వెళ్ళుటచే నలసటచెంది ఒక చెట్టునీడను విశ్రమించెను. శబరి అను భక్తురాలు అచట నున్న శ్రీరాముని మహారాజుగా గుర్తించి నమస్కరించి యెదుట నిలబడెను.

ఆమెను జూచి రాముడిట్లు పలికెను. శబరీ! నాసోదరులైన లక్ష్మణాదులు దూరములో నున్నారు. ఆకలిదప్పికలచే బాధపడుచున్నాను. అనెను. అంతట శబరి యిట్లు చెప్పెను. శ్రీరామా! ఇచటికి సమీపమునందు ఒక సరస్సుతీరమున

దుర్గాలయముగలదు. ఈ రోజు మంగళవారము. దేవికి ప్రీతి యైన రోజు. చాలమంది స్త్రీలు భక్ష్యభోజ్యాది పదార్థములు తెచ్చి దేవిని పూజించుటకు సిద్ధముగానున్నారు. నీవు అచ్చటికి వెళ్ళినయెడల నీయాకలి దప్పికలు తీరునని చెప్పెను. రాము డిట్లనెను. శబరీ! కుశలవులును లక్ష్మణాదులును సైన్యమును నాకొఱకై నిరీక్షించుచుందురు. నీవు వెళ్ళి ఆస్త్రీలతో నావిష యము చెప్పుము. నేను మిక్కిలి యలసి యున్నాను. రాజా లను అనెను. ఈ మాట శబరివెళ్లి స్త్రీలతో చెప్పగా వారం దఱును మిగులసంతోషించి దుర్గను పూజించి నైవేద్యములు పెట్టిన తరువాత శ్రీరామునికి భోజనము పెట్టుదమని తీర్మా నించుకొనిరి. వారందఱును గాజులు గలగల లాడునంతటి తొందరతో నైవేద్య పాత్రలను తీసికొని దుర్గాలయము సమీపించుచుండిరి. వెంటనే ఆలయము తలుపులు బంధింప బడెను. ఆ స్త్రీలు అందఱును నిశ్చేష్టులై ద్వారము దగ్గర నిల బడియుండిరి. అప్పుడు ఆలయములోనుండి దుర్గయిట్లు పలుకు చుండెను.

శ్లో॥ అహమేవాత్ర సీతాఽస్మి రామస్సాక్షాన్మహేశ్వరః ।
యేభిన్నం మానయం త్యత్ర మాం సీతాం రాఘవం హరం ।
తేకోటి కల్పపర్యంతం పచ్యంతే రౌరవేషు హి॥

నేనే సీతను. రాముడు సాక్షాత్పరమేశ్వరుడే. నన్ను సీతగాను రాముని శివునిగాను తలంపక భేదభావముతో



Scanned with CamScanner

నున్నవారు బహుకాలము రౌరవాది నరకయాతనల ననుభ వించెదరు.

కావున నా భర్తయగు శ్రీరామునికి ముందుగా భోజనముపెట్టి సంతోషపెట్టుడు. నా భర్త భుక్తశేషమును నేను భుజించెదను అనెను.

ఈ వార్తను స్త్రీలు భోజనపదార్థములతో శ్రీరాముని చెంతకువచ్చి చెప్పగా రాముడిట్లనెను. దుర్గ సీతారూపముతో నా చెంతజేరిన యెడల మీమాటలను నమ్మెదను. లేనిచో నమ్మను. మీరు నిజభక్తులైనచో నా వాక్యములను దుర్గా దేవితో విన్నవింపుడు అనెను. వెంటనే వారిలోనుండి యొక స్త్రీ బయలుదేరి దుర్గాదేవి యొక్క ఆలయద్వారము వద్దచేరి రాముని వాక్యమును విన్నవించెను. వెంటనే దుర్గాదేవి సీతా రూపముతో తలుపులు తెరచి చిఱునవ్వుతో జలపాత్రను చేత బట్టి రాముని దగ్గరకువెళ్లి రామపాదములకు ప్రణమిల్లి ప్రక్క నిలబడెను. అపుడు రాముడు బాణప్రయోగముచే పాతాళ గంగను రప్పించి స్నానముచేసి సీతతోను తన పరివారము తోను స్త్రీలుపెట్టిన భోజనమును భుజించెను. శ్రీరాముడు వారిచ్చిన యాతిథ్యమునకు మిగులసంతోషించి ఏమికావ లెనో కోరుకొనుడని చెప్పెను. మాకీర్తిభూలోకములో శాశ్వ తముగా నుండులాగున వరమిమ్మని కోరిరి. రాముడిట్లు వర

మిచ్చెను. అమ్మా! నా పేరు రాముడు కావున నేటి నుండి స్త్రీలకందఱికిని రామా అని పేరు ప్రసిద్ధమగును. పురుషుల కంటె మీకే నాయందు శ్రద్ధాభక్తులు కల్గును. దేవ బ్రాహ్మణులయందును, సత్కథలయందును, ధర్మమందును మీరు ఎక్కువయాసక్తి కల్గియుందురు. మీరు ఎల్లపుడును పవిత్రులై సువాసినులై యుందురుగాక. శకునములందును, సర్వకర్మలయందును, మాంగల్యములయందును మీకు ప్రథమస్థానము కల్గును అని వరమిచ్చెను. ఈ కథాప్రసంగముగూడ సీతయును, దుర్గయును ఒకటే అని నిర్ధారణ చేయుచున్నది. 19-6-1941 తేదీని శ్రీరామ పీఠమున సీతాదేవియే పార్వతియై మహాత్ములవారిచ్చు నైవేద్యమును ఆరగించుటచే ఇచటగల దేవీమహిమ సామాన్యము కాదని స్పష్టమగుచున్నది.

"రామార్త రక్షణోత్సాహాయై నమః"

శతకంఠ రావణాసురుని సంహరించుటకు శ్రీరామునికి శక్తి చాలక పోవుటచే సీతాదేవియే పరాశక్తియై శతకంఠ రావణాసురుని చంపెను. వాల్మీకి విరచిత రామాయణమందు ఇట్లు చెప్పబడినది. యుద్ధరంగమున సీతపరాశక్తియై సమస్త ప్రదేశమును ఆవరించి యున్నపుడు శ్రీరాముడు సీతను పూజించినట్లుగలదు. ఆపూజచే పరాశక్తిగానున్న సీత శాంతరూపమును దాల్చెను.

ఇచట చదువరులకొక సందేహము కలుగవచ్చును. శ్రీరాముడు ధర్మస్వరూపుడు గదా! సీత భార్యగదా! భర్త భార్యను పూజింపవచ్చునా? ఇది సామాన్య మానవులకు గల్గుసందేహము. పరిశీలింపుడు. నారదమహర్షి శ్రీరామచంద్రుని దర్బారునకేగి యిట్లు స్తుతించెను.

శ్లో॥ లోకే పుంవాచకం యత్స్యాత్ తత్సర్వం త్వం హి రాఘవ ।
లోకే స్త్రీ వాచకం యత్స్యాత్ తత్సర్వం త్వం హి జానకి ॥

( అధ్యాత్మ రామాయణము )

ప్రకృతి త్రిగుణాత్మకము, పురుషుడు నిర్గుణుడు. ప్రకృతిలేని పురుషుడుగాని పురుషుడులేని ప్రకృతిగాని యేమియు చేయజాలరు. త్రిగుణాత్మకమగు మాయను గెల్చుటకే స్త్రీని దేవిగా భావించి పూజింతురు. కావుననే రామకృష్ణ పరమహంస తన భార్యయగు శారదాదేవిని జగన్మాతగా భావించి పూజించెను. కావుననే లక్ష్మణాగ్రజ పూజితాయై నమః ॥ అని దేవీనామము చెప్పబడినది.

# శ్రీరాముడు గావించిన దేవీపూజ

శ్రీరాముడు గూడ దేవీపూజ చేసినట్లు దేవీ భాగవతము మూడవస్కంధములో చెప్పబడినది.

రావణాసురుడు సీతను అపహరించిన తర్వాత శ్రీరాముడుసీతకై విలపించుచుండెను. లక్ష్మణుడు ధైర్యము చెప్పుచుండెను. రామలక్ష్మణులు పరస్పరము సంభాషించుకొనుచుండిరి. ఇంతలో ఆకాశమార్గమున భగవన్నామము గానము చేయుచు వీణ వాయించుచు నారదుడు అచటికి వచ్చెను.

ఆయన రథంతరసామమును ఉచ్చైస్స్వరముతో గానము చేయుచుండెను. రాముడు స్వాగతమిచ్చి, అర్ఘ్య పాద్యాదులతో పూజించి ముకుళితహస్తుడై నారదుని చెంత వినమ్రుడై నిలచెను. లక్ష్మణుడు రామునను సరించు చుండెను. కుశలప్రశ్నలు గావించిన పిమ్మట నారదుడు రామునితో ఇట్లు పలికెను.

రాఘవా! నీవు సామాన్యమానవునివలె ఎందుకు దుఃఖించెదవు? రావణుడు సీతను అపహరించినట్లు స్వర్గలోకములో నాకు తెలిసినది. రావణ సంహారమే నీయవతార లక్ష్యము. నీచేతిలో మరణము నొందదలచి రావణుడు సీతను అపహరించెను. జానకి పూర్వజన్మలో ఒకమునికన్యక. తపస్సు చేయుటయే ఆమె నిరంతరకృత్యము.

ఆసాధ్వి వనములో తపస్సుచేయుచుండగా రావణుడు చూచి ఆమెను మోహించి ప్రార్థించెను. ఆమె తిరస్కరించెను. అపుడతడు ఆమెజడపట్టుకొని బలాత్కరించెను. అపుడామె "రావణా! నిన్నుజంపుటకు భూతలమున నేనొకయుత్తమ స్త్రీగా ఆవిర్భవించెదను. నా యవతారము తల్లిగర్భముతో సంబంధము లేనిదిగా నుండును." అని పల్కి దుష్టాత్ముని తాకిన యీశరీరముతో నుండగూడదని దేహత్యాగము చేసెను. ఆమెయే యీసీత. లక్ష్మీదేవియొక్క అంశవలన నవతరించినది. సర్పమును జూచి పుష్పమాలగా దలచి అపేక్షించినట్లు తనవంశమును మూలచ్ఛేదముగావించుకొనుటకే రావణుడు సీతను అపహరించెను.

రామా! దేవతలు రావణుని సంహరించుటకు శ్రీహరిని ప్రార్థించినపుడు రఘువంశమున రాముడవుగా నవతరించితివిగదా! ధైర్యము వహింపుము. మహాసాధ్వియగు సీత ఒకరి వశమందుండునదికాదు. ఆదేవి నిన్నే నిరంతరము స్మరించుచుండును. స్వర్గలోకమునుండి దేవేంద్రుడు కామధేనువు పాలు ఒక పాత్రలో పోసి సీతాదేవి త్రాగుటకు నిత్యమును పంపుచుండును. అమృతతుల్యమగు సురభిగోవు పాలుత్రాగినంతనే ఆకలి దప్పిక లణగి సీత సుఖముగానుండును. ఈవిషయము నేను స్వయముగా జూచియున్నాను.

రామచంద్రా! రావణ సంహారము నిమిత్తము ఒక యుపాయము చెప్పుచున్నాను. ఈయాశ్వయుజ మాసమందు శ్రద్ధాపూర్వకముగా దేవీనవరాత్రములు చేయుటకు సంసిద్ధుడవగుము. ఈనవరాత్ర పర్వదినములలో ఉపవాసము, దేవీ పూజ, జపముహోమము సకలసిద్ధులను కల్గించును. బ్రహ్మ విష్ణు మహేశ్వరులును, ఇంద్రుడు మొ॥ దేవతలును, విశ్వా మిత్ర, భృగు, వసిష్ఠ,కశ్యపాదులును, ఈ వ్రతము గావించిరి. వృత్రాసురుని చంపుటకు ఇంద్రుడును, త్రిపురాసుర చంపుటకు శంకరుడును ఈవ్రతమును జేసిరి. మధురాక్షసుని చంపుటకు శ్రీహరి సుమేరు పర్వతముపై ఈవ్రతము సల్పెను. కావున నీవుగూడ శ్రీదేవీనవరాత్ర వ్రతమును చేసినయెడల సీతాదేవిని పొందగలవు అనిచెప్పెను.

ఆమాటవిని రాముడు నారదునితో మునీంద్రా! ఆ దేవియెవరు? ఆవ్రతవిధానమెట్టిది? అనిప్రశ్నించెను.

నారదుడిట్లు చెప్పదొడగెను. దేవి అనగా ఆదిశక్తి. చరాచర ప్రపంచమును నడిపించునది ఆపరాశక్తియే. ఆదేవి లేనిదే ఏదియుజరగదు. వ్రతవిధానము వినుము. రామా! సమతల ప్రదేశమున సింహాసనము తయారుచేసి జగదంబను ప్రతిష్ఠించి తొమ్మిదిరోజులును ఉపవాసముండి యధావిధిగా దేవిని అర్చింపుము. నేనే ఆచార్యుడనై యీవ్రతము చేయించెదను. అని బోధించి శ్రీరామునిచే నవరాత్రములకు సంకల్పము చేయించెను.

నారదుడు చెప్పిన ప్రకారము రామలక్ష్మణులు శ్రీదేవీ నవరాత్రములు చేయుచుండిరి. అష్టమిరోజున అర్ధరాత్రి సమయమున జగన్మాత సింహవాహనారూఢయై సాక్షాత్కరించి గంభీరముగా నిట్లుపలికెను.

రామా! మీసోదరులు గావించిన పూజ జప హోమాదులకు సంతుష్టురాలనైతిని; నీకు కావలసిన వరము కోరుకొనుము.

దేవతల ప్రార్థనలచే రాముడుగా అవతరించిన విష్ణువవు. అనేకావతారముల నెత్తి లోకముల నుద్ధరించినవాడవు. ఈవానరు లందఱును దైవాంశ సంభూతులు. లక్ష్మణుడు ఆదిశేషువుయొక్క అవతారము. అందఱియందును నాశక్తిగలదు. రావణునిచంపి పదునొకండు వేలయేండ్లు రాజ్యమును పాలించి తిరిగి వైకుంఠమును జేరగలవు. అని చెప్పి పరాశక్తి అంతర్ధానమయ్యెను. దేవీనవరాత్ర దీక్షముగించి శ్రీరాముడు దశమిరోజున విజయ యాత్రకు బయలుదేరెను. అందుచే ఆరోజునకు విజయదశమి అని పేరు వచ్చెను. శ్రీరామచంద్రుని కాలమునుండియు శ్రీదేవీనవరాత్రపూజలు జరుగు చున్నట్లు పై చరిత్రవలన స్పష్టమగుచున్నది.



# శ్రీ రాజరాజేశ్వరీ మాత ప్రత్యక్ష మహిమలు

శ్లో॥ యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా ।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః
యా దేవీ సర్వభూతేషు దయారూపేణ సంస్థితా ।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః
యా దేవీ సర్వభూతేషు సర్వరూపేణ సంస్థితా ।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః ॥

శ్రీసుబ్రహ్మణ్య మహర్షులవారి యుపాసన అత్యద్భుతమైనది. ఉప + ఆసనా = దగ్గరగా నుండుటయని యర్థము. ఏమంత్రము జపించినను ఆమంత్రాధిష్ఠానదేవత దగ్గరకుచేరి సాక్షాత్కరించుచుండును. గురుకటాక్షలబ్ధమైన శ్రీవారి భావనాశక్తి అంతమహిమాన్వితమైనది. శ్రీవారి దేవీపూజా తాంత్రికముగూడ అద్వితీయమైనది. కావుననే శ్రీవారి యుపాస్యదేవతయగు శ్రీ రాజరాజేశ్వరీదేవి శ్రీమహర్షులవారికిని భక్తులకును అనేక ప్రత్యక్ష మహిమలు చూపియున్నది. ఆలీలా రహస్యములు ఇచట పొందు పరుపబడినవి.

## దేవి మంగళసూత్రములు దాల్చి మహర్షికి దర్శనమిచ్చుట.

ఆంగీరసనామ సం॥ర వైశాఖ శుద్ధసప్తమీ (12 మే 1932 తేదీ)గురువారము రోజున శ్రీమహర్షులవారిచే తూ.గో.

Scanned with CamScanner

జిల్లా, రామచంద్రపురం తాలూకా పామర్రు గ్రామములో "శ్రీషట్చక్ర సీతారామ తారకబ్రహ్మానంద సప్తాహము" చేయుటకు సంకల్పించబడెను. పరిసరగ్రామములలో సప్తాహము జరుగునను వార్త ప్రచారమయ్యెను. ఎట్లు నిర్వహింపగలమా? అని కార్యకర్తలు తొక్కులాడజొచ్చిరి. కార్యకర్తలు సమావేశమై గురువర్యులను రమ్మనమని కబురుచేసిరి. ఆ సమయమున శ్రీగురువర్యులు శ్రీరామ తారకమంత్ర జప దీక్షలో నుండిరి. ఇదే సమయమని జగజ్జనని గురువర్యులకు ఇట్లు సాక్షాత్కరించెను. సప్తాహము కొన్నిరోజులుండగా సీతా పరమేశ్వరి తళతళలాడు పట్టుచీర ధరించెను. మెడలో ముత్యాలహారములు గలవు. శిరస్సుపై నవరత్నఖచిత సువర్ణ కిరీటము ప్రకాశించుచుండెను. కిరీటముపైగూడ ముత్యాల జాలరులు వ్రేలాడుచుండెను. కిరీటము తేజోమయమై యుండెను. ఆ జగన్మాత మెడలోని దివ్యమంగళసూత్రములు గురువర్యుల భుజమునకు తగిలెను. కొంతసేపటికి దేవి అదృశ్యురాలయ్యెను. కారయిత్ర్యైనమః 19 సర్వాభరణభూషితాయై నమః॥ (లలితానామము 51)

"మంగళాకృతయేనమః" 933 అను నామములకు ఈ దివ్యసందర్శనము లక్ష్యభూతమైనది. సప్తాహయజ్ఞమును జయప్రదమొనర్చుటకు నేనే కారణమనియు, ఇతరులు నిమిత్తమాత్రులనియు దేవీదరన్శములోని విశేషము.

Scanned with CamScanner

శ్లో॥ యా దేవీ సర్వభూతేషు కర్తృ రూపేణ సంస్థితా।
నమ స్తస్యై నమ స్తస్యై నమ స్తస్యై నమో నమః॥

శ్రీరామ సప్తాహయజ్ఞ నిర్వహణ కర్తృత్వము దేవిదే గాని మానవులది కాదని సారాంశము. దేవియొక్క అనుగ్రహముచే సప్తాహము మహోన్నైభవముగా జరిగెను.

ఇచట మంగళసూత్రములతో దర్శనమిచ్చుటలో గల విశేషమేమనగా వివాహ సమయములయందు "ఆవయోః సాగ్రశతవర్ష జీవనసిద్ధ్యర్థం మాంగళ్యధారణం కరిష్యే" అని సంకల్పము చేయుదురు.

శ్లో॥ మంగళ్యతంతు నానేన మమజీవన హేతునా।
కంఠే బధ్నామి సుభగే త్వం జీవ శరదాం శతమ్॥

శ్లో॥ సువర్ణమణి సంయుక్తం హరిద్రా లేపనం శుభం।
ఇదం సూత్రం త్వయాధార్యం త్వం జీవశరదాం శతమ్॥

అని వరుడు వధువుతో జెప్పుచున్నాడు. మన యిద్దరమును అవినాభావముతో నూఱు సం॥రములు జీవించునట్లు నీ మెడలో మంగళసూత్రములను కట్టుచున్నానని భావము. భర్త తన ప్రాణములను మంగళప్రదమైన సూత్రరూపమున భార్య మెడలో వేయుచున్నాడు. భర్తప్రాణములు భార్య మెడలో సూత్రరూపమున నుండునని యర్థము. భర్త జీవించి యుండుటయే స్త్రీకి మంగళము. అందుచేతనే వధువుమెడలో కట్టుసూత్రమునకు మంగళసూత్రము అని పేరు వచ్చెను.

Scanned with CamScanner

ఇట్టి గంభీరార్థమును దెల్పుటకే జగన్మాత తన మంగళ సూత్రములను గురువర్యుల భుజమునకు తగిల్చి ప్రక్కను చేరి యుండెను. ముక్తికాంత అనుక్షణము చెంత జేరి గురుమండలమును కాపాడుచుండుట మహర్షులకూటమికే చెందును. శ్రీరామ సప్తాహయజ్ఞము మహావైభవముగా జరిగెను. ముప్పదివేలమందికి అన్నదానము జరిగెను. దేవీకటాక్షమునకు ఇది యొక ప్రబల నిదర్శనము. యజ్ఞప్రియాయైనమః ॥ 881 నామము. శ్రీరాజరాజేశ్వరీదేవి యజ్ఞములచే సంతుష్టి నొందును.

యజ్ఞరూపాయైనమః॥ 769. దేవి యజ్ఞ స్వరూపురాలని భావము. చేయబోవు సప్తాహ యజ్ఞము సర్వజనసంతోషముగా జరుగుననియు, ఈపవిత్రకార్యము లోకశ్రేయస్కరమనియు, దెల్పుటకే జగన్మాత మంగళసూత్రములతో సాక్షాత్కరించెను. ఈశ్రీరామ సప్తాహ యజ్ఞముగావించిన పామరుభక్తుల జన్మసార్థకమైనది.

## శ్రీ కందర్ప సూర్యనారాయణగారికి దేవి దర్శనము.

శ్రీ కందర్ప సూర్యనారాయణగారు శ్రీ సుబ్రహ్మణ్య మహర్షికి ప్రియశిష్యులు. 1932 సం॥ రములో ఒకనాడు సూర్యనారాయణగారు ధ్యానావస్థలోనుంగా స్వర్ణసింహాసనముపై జగన్మాత సాక్షాత్కరించెను. ఆమె శ్యామసుందర రూపిణియై, చిఱునవ్వుతోనుండెను. ఆదేవియే సీతారాములై మరల పరంజ్యోతియై ప్రకాశించుచుండెను.

యా దేవీ సర్వభూతేషు మూర్తిరూపేణ సంస్థితా॥

దేవి సర్వభూతముల యందును మూర్తి రూపముతో నుండును.

యా దేవీ సర్వభూతేషు ఇచ్ఛారూపేణ సంస్థితా ॥

దేవి తన యిచ్ఛవచ్చినట్లు రూపముదాల్చుచుండును అనుటకిది ఒక నిదర్శనము.

మఱియొకప్పుడు సూర్యనారాయణగారు గాయత్రీ మంత్రము జపించు చుండగా మణిగణఖచిత స్వర్ణసింహాసనమున దివ్యసుందర విగ్రహముతో గాయత్రి సాక్షాత్కరించి ఆ దేవియే సీతారాములై కాన్పింపదొడగెను. మఱియు ఆ సింహాసనమందే గురుదేవుడు ప్రత్యక్షమయ్యెను. ఒకే సింహాసనమున గాయత్రియు, ఆమెయే సీతారాములుగాను, సీతారాములే శ్రీసుబ్రహ్మణ్య మహర్షి గురురూపముతోను జాగ్రదవస్థలో సాక్షాత్కరించుట గొప్పవిశేషము. పరాశక్తి గురుస్వరూపముగా పుణ్యపురుషులకు సాక్షాత్కరించుట గురుసంప్రదాయసిద్ధము. కావుననే "గురుమండల రూపిణ్యైనమః" 713 పరశివుడు మొదలు స్వస్వగురు పర్యంతము గురుమండల మనబడును.

"గురుమూర్త్యైనమః" 603 లలితా నామమునుబట్టి గురువునకును, దేవతకును భేదములేదని పైనిదర్శనము సాక్ష్యమిచ్చుచున్నది. నిష్కళంక పరిపక్వహృదయుడగు శిష్యునికి

మంత్రసిద్ధుడగు గురువు ఉపదేశము చేసినచో ఒకే సింహాసన మున దేవియు, ఆ దేవియే గురువుగాను సాక్షాత్కరింపవలెను. గురుశిష్య పరంపర పవిత్రమైనచో ఇట్టి లీలలు భక్తులకు అనుభవ మగుచుండును.

## శ్రీ కామరాజుగెడ్డ విజయలక్ష్మమ్మగారికి దేవి దర్శనము.

శ్రీ కామరాజుగెడ్డ పాపరాజుగారును, వారిభార్య విజయ లక్ష్మమ్మగారును శ్రీ గురుచక్రవర్తికి శిష్యులై యుండిరి. ఒకప్పుడు శ్రీ విజయలక్ష్మమ్మగారికి గర్భకోశమున పెద్దవ్రణము బయలుదేరి మిగుల బాధపడుచు జీవితముపై నిరాశపొంది యుండిరి. ఆ బాధ భరించలేక ఆదంపతులిద్దఱును రాజమండ్రి నుండి మహేంద్రవాడ వెళ్ళి శ్రీగురువర్యులకు ఆ విషయమును విన్నవించుకొనిరి. మహర్షులవారి శుభాశీస్సులంది ఆదంపతులు శ్రీరామ పీఠముపై గల దేవిని స్మరించుచు 12 ఆగష్టు 1941 తేదీ రాత్రి గం॥ 9-00 లకు మహేంద్రవాడ నుండి విశాఖ పట్టణము బయలుదేరిరి. వెన్నెలలో వారి జట్కాబండి ప్రయా ణము చేయుచుండెను. మహేంద్రవాడ దాటినతర్వాత జగ జ్జనని యెఱ్ఱని చీర కట్టుకొని సర్వాలంకార శోభితయై విఘ్నే శ్వరుని చంకబెట్టుకొని జట్కాబండి ముందు నడువసాగెను. బండి వేగముగా వెళ్ళుచున్నప్పుడు దేవి గూడ వేగముగా నడచుచుండెను. విజయలక్ష్మమ్మగారికి మాత్రమే ఆ దేవి కాన్పించుచుండెను. బిక్కవోలు రైలుస్టేషను సమీపించు సరికి దేవి అదృశ్యురాలయ్యెను.

పరాశక్తికి "శ్రీ మాతా" అని పేరుగలదు. ఆప త్కాలమున అమ్మా అని పిలుచుట లోకప్రసిద్ధము. సకల జగత్తులకును తల్లి కావున దేవి సంసారార్ణవమునుండి దాటించి దుఃఖములను పోగొట్టు సామర్థ్యము గలది. విజయ లక్ష్మమ్మ గారికి దుర్భరవేదనను పోగొట్టి కాపాడవలసిన తరుణమే తెంచెను. అందుచే శ్రీరాజరాజేశ్వరీ మాత విఘ్నేశ్వరుని చంకబెట్టుకొని జగన్మాతృరూపముగా సాక్షాత్కరించెను.

శ్లో॥ "యా దేవీ సర్వభూతేషు మాతృ రూపేణ సంస్థితా"
అను దానికి పై నిదర్శనము ఒక సాక్ష్యము.

విజయ లక్ష్మమ్మగారు విశాఖపట్టణము వెళ్ళి వైద్యము చేయించుకొని స్వల్ప కాలములోనే సంపూర్ణారోగ్యవంతు రాలై తమ భర్తగారితో మహేంద్రవాడ వెళ్లి వృష సం॥ర పుష్యశుద్ధ అష్టమి (26-12-1941 తేదీ) శుక్రవారము రోజున శ్రీదేవీపూజ చేయించు కొనుచుండిరి. "సర్వవ్యాధి ప్రశమ న్యై నమః" 551 నామము దేవి అన్ని రోగములను పోగొట్టు సామర్థ్యముగలది అని యర్థము.

పూజాసమయములో జరిగిన యద్భుతమేమనగా రాజ మండ్రి నివాసులైన శ్రీనిమిషకవి వెంకటరమణమ్మగారికి జగ న్మాత సర్వాలంకార శోభితయై, ప్రసన్నవదనయై, చైతన్య మూర్తియై దేదీప్యమానముగా ప్రకాశించుచు శ్రీరామపీఠము పై సాక్షాత్కరించెను.

Scanned with CamScanner

శ్రీచక్ర నిలయాయై నమః ॥ 996 దేవి శ్రీచక్రము స్థానముగా గలది. శ్రీగురువర్యుల శ్రీరామ పీఠము సామాన్య మైనది కాదనియు, పరిపూర్ణ మంత్రశక్తిసంపన్న మనియు లోకమునకు వెల్లడిచేయుటకే దేవి అట్లు సాక్షాత్కరించెను.

"సద్యః ప్రసాదిన్యై నమః" 383 నామము. నిజ భక్తితో గొల్చినవారికి దేవివెంటనే దర్శనమిచ్చును.

శ్లో॥ "యా దేవీ సర్వభూతేషు చేతనేత్యభి ధీయతే"

అను ప్రమాణమునకు ఈ దివ్యదర్శనము ఒక సాక్ష్యము.

## వాలుజడతో దేవి నాట్యము చేయుట

15-1-1944 తేదీ స్వభాను సం॥ర పుష్య బహుళ పంచమీ శనివారమురోజున మధ్యాహ్నము గురువర్యులు నివేదనచేయుచుండగా దేవి వాలుజడతోనాట్యము చేయుచు నివేదన మారగించెను. పరాశక్తి నాట్యము నందాసక్తి గలది.

"లాస్య ప్రియాయైనమః" 738 నామము దేవి నృత్య మందు విశేషప్రీతికలది.

ఆనందముగా నున్నపుడు గాని నాట్యము రాదు. శ్రీమహర్షులవారి మంత్రమునకు సంతుష్టిచెంది శ్రీరామపీఠ ముపైనుండి లేచి దేవి నాట్యచేసెను.

Scanned with CamScanner

## కర్రి చెల్లాయమ్మగారికి దేవి దర్శనము.

శ్రీ తారణనామ సం॥ర వైశాఖ శుద్ధ సప్తమిా 25-4-1944 తేదీ స్థిరవారము రోజున మహేంద్రవాడలో "శ్రీ షట్చక్ర సీతారామతారకబ్రహ్మానంద ద్వితీయసప్తాహ యజ్ఞము" శ్రీగురు దంపతులచే చేయించుటకు భక్తులు నిశ్చయించుకొనిరి. ఆ సప్తాహమునకు శ్రీ కర్రి నారయ్య గారును, వారిభార్య చెల్లాయమ్మగారును ప్రధానులై కార్య రంగముల నడపుచుండిరి. పందిరి యెట్లు వేయవలెనా! అని ఆలోచనలు సాగుచుండగా శ్రీ చెల్లాయమ్మగారికి జగన్మాత నిరాలంబములో కనపడి "విశాలం విశాలం" అని చేయి ఊపుచు దర్శనమిచ్చెను. ఆ దేవి ఎఱ్ఱని చీర కట్టుకొని పెద్ద బొట్టు పెట్టుకొని చెవులకు జూకాలు అలంకరించుకొని "విశాలం విశాలం" అని చేయి ఊపుచు దర్శనమిచ్చెను.

దేవి కటాక్షముచే సప్తాహము మహోవైభవముగా జరిగెను. ఇరువదివేలమందికి అన్నదానము జరిగెను. నిరాలంబములో దర్శనమిచ్చుటకు కారణమేమనగా లలితా నామములలో "నిరాధారాయైనమః" 132 "నిరాశ్రయాయైనమః" 147, "నిరాలంబాయై నమః" 877 అని చెప్పబడినది. పరాశక్తికి ఇతరములేవియు ఆధారములు లేవనియు, సకలమునకు దేవియే ఆధారమనియు సిద్ధాంతము. శ్రీరాజరాజేశ్వరీ దేవియే చరాచరప్రపంచమందంతటను వ్యాపించియున్నదనియు, ఈ



Scanned with CamScanner

దేవియే బ్రహ్మవిద్యయనియు సారాంశము. కావుననే "బ్రహ్మవిద్యా రాజరాజేశ్వరీ పూజాం కరిష్యే" మహర్షుల వారిపూజా సంకల్పము. ఇట్టి గంభీరార్థమును దెల్పుటకే దేవి నిరాలంబములో దర్శనమిచ్చెను.

## శ్రీ గాది సుభద్రమ్మగారికి దేవీ సాక్షాత్కారము.

తూ. గో. జిల్లా రామచంద్రపురంతాలూకా రాయవరం గ్రామములో డాక్టరు శ్రీగాది చలమయ్య L. M. & S. సుభద్రమ్మ అను దంపతులుండిరి. వీరిద్దరును మహర్షి శిష్యులైయుండిరి. ఒకప్పుడు సుభద్రమ్మగారికి ఆరోగ్యము చెడిపోయెను. లేచి నిలబడుటకు శక్తిలేని స్థితిలోనికి ఆమె మారిపోయెను. వైద్యము చేతిలోనున్నను ప్రయోజనము లేకపోయెను. పార్థివసం॥ర జ్యేష్ఠ శుద్ధ పంచమీ (15 జూన్ 1945 తేదీ) శుక్రవారమురోజున శ్రీ సుభద్రమ్మగారు ఉదయముననే లేచి స్నానముచేసి ఒక గదిలో గూర్చుండి ప్రశాంతముగా గురుదంపతులను ధ్యానించుచు ఆరోగ్యము ప్రసాదించవలసినదిగా జగన్మాతను ప్రార్థింపసాగిరి. ఆర్తురాలైయున్న సుభద్రమ్మగారి ప్రార్థన గమనించి శ్రీ రాజరాజేశ్వరీ దేవి గురుపత్నియగు శ్రీ బాపనాంబగారి రూపముతో, సర్వాలంకారశోభితమైె కలకలలాడు ముఖముతోను, చిఱునవ్వుతోను సాక్షాత్కరించి సుభద్రమ్మగారి చేయి పట్టుకొని నీకు భయం లేదు త్వరలోనే సంపూర్ణారోగ్యము కల్గును" అని చెప్పి

అదృశ్యురాలయ్యెను. జగజ్జనని స్పర్శ తగిలినవెంటనే ఆమెకు గొప్పబలమును, నూతనోత్సాహమును కల్గెను. దేవి సందర్శనభాగ్యము ఉదయము గం 8-00 లకు కల్గెను. వెంటనే ఆమె కుంకుమ, పూజాద్రవ్యాదులు పట్టుకొని వెళ్ళి మహేంద్రవాడలో శ్రీరామపీఠముపైగల దేవికి పూజ చేయించుకొనిరి. శీఘ్రకాలములోనే ఆమెకు సంపూర్ణారోగ్యము కల్గెను.

దేవి గురుపత్నీ రూపమునగూడ సాక్షాత్కరించుట మహర్షుల కూటమికిచెందిన సంప్రదాయలక్షణము. శ్రీసుబ్రహ్మణ్య మహర్షులవారు అయిదవ యేటనుండియు శ్రీసీతారాములతో స్వేచ్ఛావిహారలీలలు నెఱపియుండిరి. పర్వతగుహలలో ఏకాంతవాసులై యుండు మహర్షులచెంతను, అవధూతలచెంతను సేవలు గావించి బ్రహ్మవిద్యావాహినిని గృహస్థులకు అందజేసిన లోకోత్తర పుణ్యపురుషులు. మహిమాన్వితులగు గురువులు మంత్రదీక్ష నొసగినయెడల ముక్తికాంత గురుపత్నీ రూపమున సాక్షాత్కరించును. కావుననే లలితానామములలో "గురుప్రియాయై నమః" 722. దేవి గురుపత్నీ రూపురాలనియు, బహుజనాశ్రిత పుణ్యాత్ములగు శిష్యులకు మంత్రదీక్ష నొసగి ఎవరు గురువు లనిపించుకొనుచున్నారో వారియందు ప్రేమకల్గి గురుపత్నీ రూపమున సాక్షాత్కరించుననియు గురుపరంపరా సంప్రదాయము. సర్వగురువు ఈశ్వరుడు. సదాశివునిభార్య పరాశక్తి. గురువునకును ఈశ్వరునికిని

Scanned with CamScanner

భేదములేదు. పరాశక్తికిని గురుపత్నికిని భేదములేదు. "సర్వ వ్యాధి ప్రశమన్యై నమః" 551. శ్రీ దేవి సమస్తవ్యాధులను పోగొట్టును. "క్షిప్రప్రసాదిన్యై నమః" 869. భక్తులను శీఘ్రముగా అనుగ్రహించునది. ఆర్తురాలై ప్రార్థించుచున్న సుభద్రమ్మగారిని రక్షించుటకు శ్రీరామ పీఠముపైనుండి రాయవరము వెళ్ళి భక్తురాలికి దర్శనమిచ్చుటకంటె ప్రబలనిదర్శనమేమి కావలెను.

## లింగాల సూర్యనారాయణకు దేవి దర్శనములు.

శ్రీగురువర్యులు ఒకప్పుడు దేవీ నవరాత్రదీక్షలో నుండిరి. నేను గురువర్యుల పాదములచెంత కుడిప్రక్కకూర్చుని యుంటిని. గురుపుత్రులైన శ్రీ వెంకట సూర్యనారాయణ పరబ్రహ్మంగారు దేవీ పీఠమున పూజలు చేయుచుండిరి. శ్రీ ముళ్ళపూడి గంగరాజుగారును, వారి కుమార్తె వీరమ్మగారును, శ్రీ కర్రి నారయ్య మొదలగు శిష్యులును మేడపై భాగమున శ్రీ గురుదేవుని సమక్షమున కూర్చుండియుండిరి. ఉదయము గం 11-00 ల కాలము దేవికి కుంకుమపూజ విధి విధానముగా జరుగుచుండెను. శ్రీగురువర్యులు అనిమిషులై దేవీ రూపమును జూచుచు మంత్రమును జపించుచుండిరి. అప్పుడు జగన్మాత గురుదేవునియెదుట నిలబడియుండెను. ఆ దేవి ఉత్తరముఖముగా నుండెను. నల్లని నెడల్పైన నాలు జడ ప్రేలాడుచుండెను. దేహము నీలవర్ణముగా నుండెను.

Scanned with CamScanner

ఉదారంగు జరీపట్టు చీర ధరించియుండెను. ఆ దివ్యమూర్తి నిగనిగలాడుచు ప్రకాశించుచుండెను. ఆ పరాశక్తి సుమారు పంద్రెండడుగుల యెత్తుగానుండెను. శరీరము గంభీరముగాను, పుష్టిగాను నుండెను. పాదాది శిరఃపర్యంతమును ఆ జగజ్జనని సందర్శించితిని. వెంటనే దేవి అదృశ్యురాలయ్యెను.

పట్టపగలు మధ్యాహ్నకాలమున పూజాసమయములో భక్తబృందము మధ్య శ్రీగురుపుంగవులయెదుట దేవి దర్శనమిచ్చుటలోగల రహస్యము. "ఆది శక్త్యై నమః" 615. చరాచర ప్రపంచసృష్టికి ఆదియందున్న శక్తిస్వరూపము. "గురుమండల రూపిణ్యై నమః" 719. దేవి గురుస్వరూపముగా శిష్యులను అనుగ్రహించును. గురుశిష్య కూటమికి గురుమండలమని పేరు. శ్రీ సుబ్రహ్మణ్యమహర్షి పూజ యథార్థమైనదేయనియు, ఆడంబరము కాదనియు దెల్పుటకే ఈ దివ్యదర్శనము, "భక్తహార్ద తమోభేద భాను మద్భాను సంతత్యై నమః" 404. భక్తుల మనస్సునందున్న యజ్ఞానము చీకటిని పోగొట్టుటకు సూర్యుని కిరణసమూహామువంటిదని భావము. "నీలచికురాయైనమః" 185. నల్లని కుంతలములు గలది. ఇది సౌందర్యలక్షణము. అందుచేతనే నల్లని వాలుజడతో సాక్షాత్కరించెను.

## మఱియొక దివ్యదర్శనము.

వ్యయనామ సం॥ర ఆశ్వయుజ శుద్ధ సప్తమి (2 అక్టోబరు 1946 తేదీ) బుధవారము మూలానక్షత్రము మొదలుకొని మహేంద్రవాడలో శ్రీ దేవీ పీఠమున జరుగు పూజాదికము నేనే

చేయవలసి వచ్చెను. అప్పుడు గురుపత్ని బాపనాంబగారును, గురుపుత్రులైన వెంకటసూర్యనారాయణ పరబ్రహ్మం గారును గ్రామాంతరము వెళ్ళియుండిరి. ఆదేవీ తాంత్రికరహస్యము నాకు ఎంతమాత్రమును తెలియదు. కాని యిట్టి మహత్తరమగు పూజ చేయు భాగ్యము లభించెనుగదా! అని నాలో నేను ఉప్పొంగుచు పూజ చేయుచుంటిని. శ్రీ గురువర్యులు తమ నిర్ణీతస్థానములోనే గూర్చుండి మంత్ర పునశ్చరణ చేయుచుండిరి. శిష్యులును, భక్తులును గురుసన్నిధిని కొలువుదీర్చి నిశ్చలగాంభీర్యము వహించియుండిరి. కొందఱు భక్తులు పంచదారపొట్లములను, కొందఱు ముద్దహారతికర్పూరపు పొట్లములను దేవిసన్నిధిని సమర్పించుకొనిరి. దేవిని అభిషేకించు గోక్షీరపాత్రములో పంచదార వేయవలసియుండెను. కర్పూరమును, పంచదారయును ఒకేరూపములో నుండుటచే పంచదార యనుకొని హారతికర్పూరమును గోక్షీరములో వేసితిని. ఆ పదార్థమునే దేవికి అభిషేకమునకును, నివేదనమునకును సమర్పించితిని. పూజాంతమున పాత్రలోని తీర్థమును ముందుగా గురువర్యులకిచ్చితిని. తరువాత క్రమముగా అందఱికిని ఇచ్చితిని. హారతికర్పూరపుపూటుచే గురువర్యుల కంఠమును, భక్తుల కంఠములును ఒక్కసారి భగ్గున మండిపోయెను. జగన్మాతను తమ సమక్షమున దర్శించుచు అఖండ తపోదీక్షలోనున్న గురుదేవుని కంఠము మండుటయనగా దేవి కంఠము గూడ మండిపోవుటయే గదా! అల్పజ్ఞుడనగు నన్ను దేవి పరీక్షింపదలచెను.

7 అక్టోబరు 1946 తేదీ సోమవారము రోజున నేను గురువర్యులవద్ద సెలవు పుచ్చుకొని నా మకాము గ్రామమైన వేగాయమ్మపేట వెళ్ళిపోతిని. ఆ మరునాటి నుండియే నాకు ఊపిరినొప్పి ప్రారంభమై క్రమముగా బాధ ముదిరెను. కూర్చుండుటకు గాని, నిలబడుటకు గాని, పండుకొనుటకు గాని వీలులేని దుర్భరబాధలో నుంటిని. హఠాత్తుగా ప్రాణము పోవునేమో యనిగూడ భీతి కల్గెను. 9–10–1965 తేదీ బుధవారం రాత్రి బాధ భరింపలేక తపోరాశియగు గురుదేవుని ముక్తికాంత యగు శ్రీ రాజరాజేశ్వరీ దేవిని స్మరించి నా యపరాధములను మన్నింపుడని యేడ్చుచునే ప్రార్థింప మొదలుపెట్టితిని. ఆర్తుడనై యున్నా నా యేడ్పును గమనించి కనికరించి జగన్మాత నా యెదుట ఈ రీతిగ ప్రత్యక్షమయ్యెను.

తేని పదునాలుగేండ్ల యీడు గలదియై నీలవర్ణ దేహముతో విరాజిల్లుచుండెను. గళ్ళ పరికిణీ కట్టుకొని యుండెను. నీళ్ళబిందె భుజముపై ధరించెను. వజ్రపుపొడి నాటిన బంగారు ముక్కుపుడక ధరించియుండెను. మెడలో వివిధాభరణములు గలవు. ఒక్క నిమిషము మాత్రమే ఆ దేవిని దర్శించగల్గితిని. ఆ మరుక్షణము నుండియే నాకు ఊపిరినొప్పి తగ్గుట ప్రారంభమయ్యెను.

13 అక్టోబరు 1946 తేదీని నేను మహేంద్రవాడ వెళ్ళి దేవి పీఠమునకు నమస్కరించి గురుదేవునితో నా యపరాధమును విన్నవించుకొంటిని. అంతటితో నాకు సంపూర్ణారోగ్యమును, నూతనోత్సాహమును కల్గెను.

Scanned with CamScanner

" యా దేవీ సర్వభూతేషు దయారూపేణ సంస్థితా "

దేవి అన్ని భూతములయందును దయ గలదని అర్థము. ముక్కున ఆభరణము ధరించుటలో గల విశేషము ఏమనగా

" తారాకాంతి తిరస్కారి నాసాభరణ భాసురాయైనమః"

(లలిత 20.)

నక్షత్ర కాంతిని తిరస్కరించు నాసాభరణము గలది. నాసాభరణము ధరించుట పాతివ్రత్య లక్షణము. ఈ భావము లను చూపుటకే దేవి పై విధముగా సాక్షాత్కరించెను.

## గోదావరి వెంకటశాస్త్రిగారికి దేవి దర్శనము

గురుపుత్రులైన శ్రీ వెంకట సూర్యనారాయణ పరబ్రహ్మం గారికి ప్రథమకళత్ర వియోగము కల్గుటచే ద్వితీయ వివాహము చేయవలసివచ్చెను. ప॥ గో॥ జిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా కోనాల గ్రామ నివాసులైన శ్రీ గోదావరి వెంకటశాస్త్రిగారి కుమార్తె చి॥ సౌ॥ అగు సుభద్ర నిచ్చి వివాహము గావించుటకు నిశ్చయించిరి.

( 1946 సం॥రం జూలై నెలలో ) వ్యయనామ సం॥ర ఆషాఢ శుద్ధ పంచమి రోజున ముహూర్తము నిశ్చయింపబడెను. పెండ్లివారు చవితి రోజుననే మహేంద్రవాడలో బయలుదేరి కోనాల వెళ్ళిరి. వార్ధక్యముచే గురువర్యులు మహేంద్రవాడ లోనే యుండిపోవలసి వచ్చెను. గురువర్యుల యుపాసన అస మానమైనది. చవితి రోజున సాయంకాలం పెండ్లివారు కోనాల చేరియుండిరి. మహేంద్రవాడలో శ్రీ గురువర్యులు ఆ రోజు

Scanned with CamScanner

సాయంకాలమువేళ శివగణమునకును విష్ణుగణమునకును మధ్య వధూవరులు కూర్చుండియున్నట్లు భావించి తపస్సు ప్రారంభించిరి. మహేంద్రవాడలో గురువర్యులు గావించు తపఃప్రభావముచే కోనాల గ్రామములో పెండ్లిదీక్షలోనున్న గోదావరి వెంకటశాస్త్రిగారికి శ్రీ రాజరాజేశ్వరీమాత సాక్షాత్కరించెను. ఆ దేవి సర్వాలంకారశోభితయై కిరీటము దాల్చియుండెను. మెడలో రత్నహారములును, ముత్యాలహారమును, ప్రకాశించు చుండెను. ప్రసన్నవదనయై యుండెను. దేవి "సర్వమంగళా" అను పేరు గలది. "భక్తసౌభాగ్యదాయిన్యై నమః" 117 లలిత. శ్రీదేవి తన భక్తులకు సకలసంపదలను ఇచ్చునది. శ్రీ గురుచక్రవర్తి భావించినంతనే దేవి సాక్షాత్కరించుచుండును.

## దేవి బాలయై మహర్షిప్రక్క కూర్చుండుట.

ఒకరోజున శ్రీ గురువర్యులు మధ్యాహ్నము మూడు గంటలు మొదలు ప్రదోషకాలము వఱకును శ్రీరామతత్త్వమును బోధచేయుచుండిరి. ఆ రోజున కంటిపూడి శ్రీరాములుగారిభార్య వీరమ్మగారును, మఱికొందఱు స్త్రీ పురుష భక్తులును గురుసాన్నిధ్యమున బోధ వినుచుండిరి. సాయంకాలము ప్రదోషకాలమయ్యెను. అపుడు శ్రీ గురువర్యులు ప్రసాదమును శ్రీ సీతారాములకు నివేదనముచేసి ఒక్కొక్కరినేపిల్చి ప్రసాదమిచ్చుచుండిరి. అందఱును వెళ్ళిపోయిరి. నేను ఒక్కడనే మిగిలియుంటిని. నాకు కూడ ప్రసాదము అనుగ్రహింపుడని కోరితిని. నాయనా! నా యెడమప్రక్క

కూర్చుండిన బాలిక యెవరు ? అని నన్ను ప్రశ్నించిరి. నాకు ఎవరును కాన్పించుటలేదని సమాధానించితిని. వెంటనే దేవి అదృశ్యురాలైనట్లు గురుపుంగవులు చెప్పిరి. మానవులెవరో, దేవత లెవరో, తెలియని పరిపూర్ణ బ్రహ్మసముద్రమందు ప్రతినిమిషమును ఓలలాడుచుందురని సారాంశము. శిష్యు లందఱును వెళ్ళిపోయినతర్వాత వాత్సల్యముతో నన్ను జేర బిల్చి యీ రహస్యమును జెప్పిరి. "గురుమండల రూపిణ్యై నమః 713 లలిత. పరాశక్తి గురుమండల రూపముగానుండి భక్తులను కాపాడుచుండునని భావము.

ఆహా ! ఏమి గురువు ! ఏమి తపోరాశి ! శ్రీవారిని సేవించిన భక్తుల పుణ్య మేమనవచ్చును.

## ఫలశ్రుతి

శ్రీ సుబ్రహ్మణ్యమహర్షులవారు అఖండతపస్సుగావించి నమ్మినభక్తులకు దేవతా సాక్షాత్కారములను కల్గించిన పుణ్య భూమి యగుటచేతను, శ్రీసీతారాములు హనుమంతుడు సంచ రించిన ప్రదేశమగుటచేతను శ్రీరామక్షేత్రము ముముక్షువు లకు ముఖ్యకేంద్రము. శ్రీ గురు మహిమ యిట్లు చెప్పబడినది.

శ్లో॥ దివా ప్రకాశకః సూర్యః శశీ రాత్రౌ ప్రకాశకః ।
గృహప్రకాశకో దీపః తమో నాశకరస్సదా
రాత్రౌ దివా గృహస్యాంతే గురుః శిష్యం సదైవహి ।
అజ్ఞానాఖ్యం తమస్తస్య గురుః సర్వం ప్రణాశయేత్ ,
తస్మాద్గురుః పరం తీర్థం శిష్యాణా మవనీపతే ॥.

పద్మపురాణము, భూమిఖండము 68 స. 12-14 శ్లో॥ సూర్యుఁడు పగటిని, చంద్రుఁడు రాత్రిని, దీపము గృహమును మాత్రమే ప్రకాశింపజేయును. గురువు రాత్రింబగళ్ళు శిష్యుని యజ్ఞానాంధకారమును పోఁగొట్టి తేజోరాశిలో విహరింపజేయును.

శ్లో॥ శిష్యాణాం పరమం పుణ్యం ధర్మరూపం సనాతనం ।
పరం తీర్థం పరం జ్ఞానం ప్రత్యక్ష ఫలదాయకం ॥

ప్రత్యక్షఫలము కలిగించు గురువునకుమించిన పుణ్యతీర్థము శిష్యులకు లేనేలేదు. మంత్రోపదేశము నొసగిన గురుస్వరూపమును ధ్యానించుటచే యశస్సు వృద్ధియగును. గురుమంత్రము జపించుటవలను, గురుతీర్థము సేవించుటవలనను, గురుప్రసాదము స్వీకరించుటవలనను అనంతఫలము కల్గును. గురుసేవచే సౌఖ్యమును. గురుకీర్తనముచే ఆనందమును, గురుదర్శనముచే మనోల్లాసమును కల్గును. గురువును పూజించి నీరాజన మిచ్చినచో సర్వసిద్ధులును కల్గును.

## — సద్గురు లక్షణము. —

శ్లో॥ మాతృతః పితృతః శుద్ధః శుద్ధ భావోజితేంద్రియః
సర్వాగ మానాం సారజ్ఞః సర్వశాస్త్రార్థ తత్త్వవిత్ ॥
పరోపకార నిరతో జప పూజాది తత్పరః
అమోఘ వచనః శాంతో వేద వేదార్థ పారగః ।
యోగమార్గాను సంధాయీ దేవతా హృదయం గమః
ఇత్యాది గుణసంపన్నో గురురాగ మసమ్మతః ॥

శారదా తిలకమ్ 3 - 142 - 144. సద్గురులక్షణములు ఇట్లుండవలెను. సత్కులమందు పుట్టియుండవలెను. జితేంద్రియుడై పరిశుద్ధభావములు కలవాడై యుండవలెను. సర్వాగమ శాస్త్రసారమైన బ్రహ్మానుభూతి పూర్ణముగా నుండవలెను. పరోపకారనిరతుడై జపపూజాతత్పరుడై, అమోఘవచనుడై శాంతుడై, వేదసారము తెలిసినవాడై, యోగమార్గాను సంధాయియై దేవతలకు ప్రీతికల్గించువాడై యుండవలెను. శ్రీ సుబ్రహ్మణ్యామహర్షులవారియందు పై లక్షణములన్నియు కేంద్రీకరించియుండుటచే ఈ దేవీపీఠముపూజార్హమైయున్నది.

పూజా :- పూః జాయతే అనేన ఇతిపూజా । పూః= ఫలసిద్ధి । జాయతే=కల్గును. ఈ పనిచే తలచినపని నెరవేరును కావున పూజా అను శబ్దము సార్థకమగుచున్నది.

అభిషేకముచేయుటచే ఆత్మశుద్ధి, గంధము ఇచ్చుటచే పుణ్యప్రాప్తి, నైవేద్యమువలన ఆయుర్వృద్ధి, మనస్సంతుష్టియు కల్గును. ధూపమిచ్చుటచే ధనప్రాప్తి కల్గును. దీపము చూపుటచే జ్ఞానోదయమగును. తాంబూలమిచ్చుటచే సమస్తభోగములు కల్గును. నమస్కారముచేయుటచేతను జపించుటచేతను అభీష్టములు నెరవేరును. మొదట మానసిక పూజ చేసికొని పిమ్మట బాహ్యపూజ పూర్తిగావించుకొని నమస్కరించి అ తరువాత గురువు ఉపదేశించిన ఆ మంత్రము జపించవలెను. ఇట్లు చేసినచో గృహస్థులకు భోగమోక్షములు సిద్ధించును.

శ్లో॥ జకారో జన్మ విచ్ఛేదః పకారః పాపనాశకః ।
తస్మాజ్జప ఇతిప్రోక్తో జన్మపాప వినాశకః ।

( ఆగ్నేయ పురాణము )

పాపములను పోగొట్టి జన్మరాహిత్యము కల్గించునది కావున జప మనబడుచున్నది. కావున భగవంతుని విభూతులలో "యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి" (గీత 10 అ25 శ్లో) అని చెప్పబడినది.

కర్పూరహారతి యిచ్చుటలోగల విశేషము ఏమనగా: భగవంతుడు జ్యోతిస్స్వరూపుడు. హారతి జ్యోతియొక్క అంశ. హారతి జ్యోతిశిఖ ఊర్ధ్వముఖమును చూపుచుండును. జీవుడు ఊర్ధ్వగతిని పొందుటను దెల్పుటకే జ్యోతి వెలిగించుట.

శ్లో॥ యథైవోర్ధ్వగతి ర్నిత్యం రాజ్యదీప శిఖా శుభా ।
దీపదాతుస్తథైవోర్ధ్వగతి ర్భవతి శోభనా ॥

( రణవీరభక్తి రత్నాకరము )

శ్రీ భగవానునికి సమర్పించిన హారతి భక్తునియొక్క శరీరమునకు స్పర్శతగిలిచో వేయి యజ్ఞములలో అవభృథ స్నానముచేసిన ఫలము కల్గును. మఱియు హారతిని జేతులతో గ్రహించి కండ్లకు అద్దుకొనుటలోగల విశేషమేమనగా కంఠ పైభాగమునందే జ్ఞానతంతువులుండును. ఆ జ్ఞానతంతువుల యందు విలక్షణమైన దివ్యశక్తి జనించి భక్తుని దేహమును దేవతామూర్తిగా నొనర్చును. ఈ దేవీపీఠమునందులగల విశేషము అత్యద్భుతము.

Scanned with CamScanner

## దేవీపూజా ఫలితము.

ఆనందము, అమితైశ్వర్యము, ఆరోగ్యము, రోగనాశము, అద్భుతాపుతసంపత్తి. రాజ్యలక్ష్మి, విద్యాభివృద్ధి, నిత్యమును విజయము, అణిమాద్యష్టఫలసిద్ధి, యోగసిద్ధి, భగవతీ సాక్షాత్కారములు అనేకశుభములుకల్గి గృహస్థులు నిత్యకల్యాణము, పచ్చతోరణములతో సుఖించెదరు. ఈ పూజ పితృవంశమునందును, మాతృవంశమునందును, భార్యవంశమునందును రాబోవుఇరువదియొక్క తరమువారిని తరింప జేయును. స్త్రీలకు సౌభాగ్యమును కల్గించును.

ఈ చరిత్రాధిష్ఠాన దేవతలగు శ్రీ సీతారాములు విశ్వమానవ కళ్యాణము చేకూర్చి సర్వులకును సకలసంపదల నొసంగి రక్షించుచుండుగాక.

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం ।
న్యాయేన మార్గేణమహీం మహీశాః ।
గోబ్రాహ్మణేభ్య స్శుభమస్తు నిత్యం ।
లోకా స్సమస్తాస్సుఖినో భవంతు॥
కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ ।
దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః ।
అపుత్రాః పుత్రిణస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః ।
అధనా స్సధనాస్సంతు జీవంతు శరదాం శతమ్ ।
మంగళం కోసలేంద్రాయ । మహనీయ గుణాబ్ధయే ।
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం॥
వేదవేదాంత వేద్యాయ మేఘశ్యామలమూర్తయే ।
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళం॥
సర్వేజనా స్సుఖినో భవంతు. ఓం శాంతిః శాంతిః శాంతిః.

స మా ప్త ము.